## క్యాబినెట్ సమావేశంలో పాల్గొన్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి జూలై 9 ప్రభాతవార్త

అమరావతి సచివాలయంలో బుధవారం సీఎం నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో సహచర మంత్రులతో కలిసి రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారని సమాచారం. ఈ క్యాబినెట్ సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళలకుఉచిత బస్సు సౌకర్యం పై కీలక ప్రకటన చేశారని, ఆగస్టు 15వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సుసౌకర్యంకల్పించబోతున్నట్లు మంత్రి క్యాంప్ కార్యాలయ సమాచారం అందింది. అయితే ఫ్రీ బస్సు జిల్లాకే పరిమితం చేయ బోతు న్నట్లు అధికారి కంగా ఆయన వెల్లడించినట్లు తెలుస్తోంది. జిల్లా దాటితే చార్జీలు వసూలు చేయబోతున్నారని సమాచారాన్ని మంత్రి క్యాంప్ కార్యాలయం వారు ప్రకటనలు పేర్కొన్నారు.




# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 10 జులై 2025


## సబ్‌జైలును అకస్మిక తనిఖీ చేసిన జైళ్లశాఖ డిజి

మదనపల్లెక్రైం, జూలై 9 ప్రభాతవార్త :

జైళ్లశాఖ డైరెక్టర్ ఆఫ్ జనరల్ (డిజి) అనిల్‌కుమార్ బుధవారం సబ్‌జైలును అకస్మిక తనిఖీ చేశారు. సాయంత్రం మదనపల్లెకు చేరుకున్న డిజి సబ్‌జైలును పరిశీలించారు. ఖైదీలకు అందుతున్న పోషకహారం గురించి అరా తీశారు. 3నెలలకు పైగా రిమాండ్‌లో వున్న ఖైదీల వివరాలు, బెయిల్ పొంది షూరీటీ లేకుండా ఇంకా రిమాండ్‌లోనే వున్న ఖైదీల వివరాలను సబ్‌జైలర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఖైదీల్లో మార్పు కోసం సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట మదనపల్లె డిఎస్‌పి మహేంద్ర, జిల్లా జైలు సూపరింటెండెంట్ వేణుగోపాల్‌రెడ్డి, మదనపల్లె సబ్‌జైలర్ లక్ష్మణ్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.



సబ్‌జైలును తనిఖీ చేస్తున్న డిజి

# మెగా పిటిఎం 2.0 కు పూర్తయిన ఏర్పాట్లు

### సుందరంగా ముస్తాబైన పాఠశాలలు కళాశాలలు... జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల్లో ట్రయల్ రన్

కడప,కలెక్టరేట్ జులై 9: ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా 2821 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో,152 ప్రభుత్వ,ప్రవేటు జూనియర్ కళాశాలలో నిర్వహప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి దాదాపు 2.91 లక్షల మంది విద్యార్థులు,13వేల మంది టీచర్లు,152 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల నుండి 32 వేలు మంది విద్యార్థులు,1600 మంది అధ్యాపకులు పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో ఈ నెల 10న నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ నిర్వహణకు విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పురయ్యాయి.జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు సుందరంగా ముస్తాబయ్యాయి. బుధవారం జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలు కళాశాలలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల ట్రయల్ రన్ నిర్వహించారు. ప్రతి పాఠశాల కళాశాల నుండి 2 నిమిషాలు వీడియోగ్రఫీ రెండు ఫోటోగ్రాఫ్ లను అప్లోడ్ చేశారు. ఆయా పాఠశాలల్లో కళాశాలలో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రముఖులు,మేధావులు హాజరుకానున్నారు. జిల్లా వ్యాప్తంగా 2821 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో దాదాపు 2.91 లక్షల మంది విద్యార్థులు 13,000 మంది టీచర్లు,152 ప్రభుత్వ,ప్రవేటు కళాశాలలో దాదాపు 32వేలు మంది విద్యార్థులు, 1600 మంది అధ్యాపకులతో మెగా పేరెంట్స్ టీచర్స్ మీట్ లు పండుగ వాతావరణం జరగనున్నాయి.మెగా శిగిలీ 2.0 ముఖ్యమైన కార్యక్రమాలు :..ఉపాధ్యాయులు.. తల్లిదండ్రులకు సమగ్ర పురోగతి కార్డులను( హోలిస్టిక్ రిపోర్టు కార్డు) అందిస్తారు. ..తల్లికి వందనం కాంపిటీషన్లలో బెస్ట్ పర్ఫామెన్స్ చేసిన విద్యార్థులకు ప్రశంసలు అందజేస్తారు. ..విద్యార్థులు అమ్మ పేరు మీద మొక్కలు నాటుతారు. ..విద్యార్థులు తల్లికి పాదాభివందనం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు..తల్లిదండ్రులు పాఠశాల అభివృద్ధికి తమ మనోభావాలను వెల్లడిస్తారు.

## గత పాపాలు మాపై రుద్దుతున్న జగన్

- బావమరిది సంతోషం కోసమే యూనివర్సిటీ ఏర్పాటు
- అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా ఏర్పాటు
- విద్యార్థుల సమస్యను పరిష్కరిస్తాం
- విద్యార్థులు సమ్మె విరమించి కళాశాలకు వెళ్ళాలి
- మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల,జూలై9 ప్రభాతవార్త

గత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేసిన పాపాలు మాపై రుద్దు తున్నారని కేవలం బావమరిది కళ్ళల్లో ,సంతోషం చూడటానికి నిబంధనలు తుంగలో తొక్కి సంబంధిత శాఖా అనుమతులు లేకుండానే యూనివర్సిటీ ఏర్పాటు చేసి విద్యార్థుల భవిష్యత్ ను పణంగా పెట్టారు అని ,త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని, ఆర్కిటెక్ యూనివర్సిటీ విద్యార్థులు సమ్మె విరమించి కళాశాలకు వెళ్లాలని శాసనమండలి సభ్యుడు రాంగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని తన నివాసము లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పులివెందుల పర్యటనలో భాగంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్కిటిక్ యూనివర్సిటీ విద్యార్థులను ప్రభుత్వం పట్టించుకోలేదు అనడం సమంజసం కాదన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా ఆర్కిటెక్ యూనివర్సిటీని ప్రారంభించడం జరిగిందని, అంతేకాకుండా భవనాలు నిర్మించకుండా ,సిబ్బందినీ నియమించకుండా కళాశాలలో ప్రారంభించడం వల్లే ఈ సమస్యలన్నీ ఉత్పన్నమయ్యాయి అన్నారు. జగన్ బామ్మర్ది సురేంద్రనాథ్ రెడ్డి కళ్ళల్లో ఆనందం కోసమే యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సి ఓ ఏ అనుమతులు లేకుండా యూనివర్సిటీ ఎలా ఏర్పాటు చేశారని ఆయన ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే సి ఓ ఏ కు కోసం ప్రతిపాదనలు పంపడం జరిగింది అన్నారు. కానీ బిల్డింగులు కానీ, ఫ్యాకల్టీ, లెక్చరర్లను కానీ లేకుండానే యూనివర్సిటీని ప్రారంభించినందున అనుమతులు ఇవ్వలేమని తెలిపారు అన్నారు. విద్యార్థులను మోసం చేసిన జగన్మోహన్ రెడ్డి వెంటనే విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలన్నారు. అన్ని భవనాలను మరియు సిబ్బందిని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామని సి ఓ ఎ కి ప్రతిపాదనలు పంపి అనుమతులు తీసుకొస్తామన్నారు.సత్య సాయి జిల్లాకి సీఎం చంద్రబాబు నాయుడు ,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటనకు వస్తున్న సందర్భంగా విద్యార్థులతో కలిసి వారి సమస్యలను అక్కడ వారి దృష్టికి తీసుకెళ్తున్నాం అన్న విషయం తెలుసుకుని అక్కడ పనిచేసే స్వామి భక్తులు జగన్ వద్దకు విద్యార్థులను తీసుకెళ్లి జగన్ రెడ్డి డిమాండ్ చేయడంవలనే ప్రభుత్వం దిగొచ్చిందని చెప్పుకోవాలన్న ఆకాంక్షతోనే కలవడం జరిగిందన్నారు. ఇదే చిత్తశుద్ధి ఉంటే గత మూడు సంవత్సరాలుగా ఎందుకు అనుమతులు తీసుకోకుండా జగన్మోహన్ రెడ్డి కాలయాపన చేశారో ఏదేమైనాప్పటికీ గతంలో తప్పులు జరిగినా వాటిని సరిదిద్ది విద్యార్థులకు న్యాయం జరిగేలా చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి, మాజీ గ్రంథాలయ చైర్మన్ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి




రాయచోటి జూలై 9 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేసి,పాత కార్మిక చట్టాలను యదావిధిగా కొనసాగించాలని, అంగన్వాడీ, మున్సిపల్ వర్కర్స్ కు తల్లికి వందనం పథకంతో పాటు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేయాలని,10 గంటల పని దానాలు వద్దు 8 గంటల పని దినాలను కొనసాగించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి డిమాండ్ చేశారు సార్వత్రిక సమ్మె సందర్భంగా బుధవారం ఏఐటీయూసీ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు కార్మిక ప్రదర్శన నిర్వహించారు, అనంతరం మోకాళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తామని పెద్ద ఎత్తున నినదించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పోరేట్ ప్రయోజనాల కోసం పని గంటలు పెంచడానికి సిద్ధపడుతోందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ, కార్పొరేట్ శక్తులకు కారు చౌకుగా కట్టబెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మిక శ్రమను దోచుకుంటున్నారని,పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్స్ గా గుర్తించి, అందుకు అనుగుణంగా జీవో విడుదల చేయాలని కోరారు.బయోమెట్రిక్, ఫేషియల్ యాప్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిద్దిగాళ్ళ శ్రీనివాసులు మాట్లాడుతూ మున్సిపల్ కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఆప్కాస్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచి , పనిభారం తగ్గించాలని డిమాండ్ చేశారు రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని,రైతుల ఆత్మహత్యలు నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కో కన్వీనర్ నేలపాటి శ్రీనివాసులు నాయకులు కేశవరావు, హరి, అంగన్వాడీ అసోసియేషన్ నాయకులు రేణుక, అనురాధ, స్వర్ణ కుమారి,పద్మావతమ్మ, సావిత్రి, దుర్గా, తులసి, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనతో రాష్ట్రం ముందడుగు

### టిడిపి జిల్లా అధ్యక్షుడు జగన్ రాజు



డి బి ఎస్ పల్లెలో ఇంటింటికి జగన్మోహన్ రాజు

రాజంపేట జూలై9 ప్రభాతవార్త

రాష్ట్రంలో మెరుగైన సుపరిపాలన ద్వారా రాష్ట్రం ప్రగతిలో ముందడుగు వేస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. బుధవారం డి బి ఎస్ పల్లెలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే బాధ్యతగా భవిష్యత్తులో మరింత మెరుగైన పాలన కోసం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తున్నామన్నారు. ఇంకా భవిష్యత్తులో మరెన్నో సంక్షేమ పథకాలను మన రాష్ట్ర సీఎం చేపట్టబోయే ప్రతి పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగిందన్నారు. అంతేకాకుండా 2047 సంవత్సరానికి ప్రపంచ పటంలో అమరావతి మొదటి స్థానంలో నిలబడే దానికి ఇప్పుడిప్పుడే అడుగులు పడుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, మాజీ టిడిపి మండల అధ్యక్షులు బాపనయ్య నాయుడు, కొండయ్య నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, పోలి చెరువు ప్రెసిడెంట్ నాగినేని నాగేశ్వర్ నాయుడు, మేడికొండు రవి నాయుడు, గ్రామ కమిటీ అధ్యక్షుడు దివాకర్ నాయుడు,టిడిపి ఉపాధ్యక్షుడు సతీష్ రాజు, కళాధర్, వెంకటేశ్వర్ల నాయుడు, ముల్లగూరి మని, పరశురాం నాయుడు, సిద్ధిక్, సన్నపునేని రమేష్ నాయుడు, బాల శంకర్ ప్రసాద్, అనిల్ కుమార్, రామయ్య, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం నాయుడు, శ్రీనివాసులు, నవీన్ కుమార్,పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

కె.వి పల్లి జులై 9 ప్రభాతవార్త :



సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం

మండలంలోని మంచాలమంద గ్రామంలో బుధవారం కౌన్సిల్ ఫర్ రూరల్ ఎంలైట్మెంట్ (సిఆర్ఈ) సంస్థ మరియు అజీమ్ ప్రేమ్జి (ఏపిఎఫ్) వారి ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె.వి పల్లి వ్యవసాయ శాఖ అధికారి మాధవి మాట్లాడుతూ రైతులు అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నది వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై అడుగులు వేయాలని దీని ద్వారా అదనపు ఆదాయం కూడా చేకూరుతుందని వ్యయం తగ్గుతుందని తెలియజేశారు .ప్రకృతి వ్యవసాయ నిపుణులు శ్రీ బోదేశావళి మాట్లాడుతూ రసాయనిక ఎరువులకు బదులుగా జీవన ఎరువులు అదేవిధంగా క్రిమిసంహారక మందులకు బదులుగా వేప నూనె కషాయాలును వాడవలనని ఆరోగ్యకరమైన పంటలను పండించడమే కాకుండా రైతులకు పంట ఖర్చులు తగ్గుతాయని భూసారాన్ని పెంచిన వాళ్ళమవుతామని తెలియజేశారు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా ఉత్పత్తి తగ్గుతుందని సందేహం వ్యక్తం చేయగా బోధి షావలి గారు ఉత్పత్తి ఏ విధంగానైనా తగ్గుదల అనేది ఉండదు అని తన సొంత అనుభవాలను వ్యక్తం చేస్తూ వారికి వివరించారు సి ఆర్ ఈ సంస్థ అధ్యక్షులు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ వడ్లకుంట గ్రామం పరిధిలో రైతులకు వివిధ రకాల ప్రకృతి వ్యవసాయ విధానాలను మోడల్స్ను చేయించి వారి అభివృద్ధికి తోడ్పడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఆయన శ్రీ ప్రహల్లాద సార్ గారు మాట్లాడుతూ ఏపిఎఫ్ వారి ప్రకృతి వ్యవసాయ ప్రోగ్రామ్ ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలి అదేవిధంగా అందులో ఏ ఏ కార్యక్రమాలు ఉంటాయి ఏ విధమైనటువంటి కార్యక్రమాలను చేపట్టాలి అనే అంశాలను వివరించారు అలాగే అగ్రనమిస్తే సిసుధాకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వడ్లకుంట గ్రామంలో ఏ ఏ కార్యక్రమాలను చేపట్టమనే ప్రగతి నివేదికను వివరించారు అదేవిధంగా ఈ కార్యక్రమానికి కమిటీ సభ్యులు మహిళ రైతులు రైతులు పాల్గొన్నారు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ అపర్ణకు రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డ్

పీలేరు జూలై 9 ప్రభాతవార్త :




ఉత్తమ సేవలు అదించినందుకు డాక్టర్ అపర్ణకు ఉత్తమ అవారు

జె. ఎన్. టీ.యూ. ఏ. ఇంజనీరింగ్ కళాశాల కలికిరి ఈ.సి.ఈ విభాగాధిపతి, జాతీయ సేవా పథకం అధికారి మరియు యూత్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ అయినటువంటి డా" కె. అపర్ణ గారికి రాష్ట్ర స్థాయి ఉత్తమ సేవ అవార్డును రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా బుధవారం అందుకు న్నారు. విజయవాడ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ నిర్వహించిన అన్యూవల్ జెనరల్ బాడీ మీటింగ్ నందు 202324 సంవత్సరమునకు ఉత్తమ సేవలకు గాను డా" కె. అపర్ణ రాష్ట స్థాయి అవార్డు అందుకున్నారు. 2017 నుండి నేటి వరకు డా" కె. అపర్ణ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కళాశాలలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మూడు సార్లు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో పచ్చదనం పరిశుభ్రత పైన అవగాహన కల్పిస్తూ, బాల్య వివాహాలు నిర్మూలన పైన అవగాహన కార్యక్రమాలు , డిజిటల్ లావాదేవీలు పైన అవగాహన కల్పించడం, అలానే రెడ్ క్రాస్ నందు లైఫ్ మెంబెర్స్ గా , చేర్పడం అన్న్యువల్ రెడ్ క్రాస్ మెంబర్షిప్ కలిగి ఉండడంతో పాటు రెడ్ క్రాస్ ద్వారా నిర్వహిస్తున్న వివిధ అవగాహన కార్యక్రమాలకు గాను రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ శాఖ ఉత్తమ అవార్డు కు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా డా " కె. అపర్ణ ని జె ఎన్ టి యూ. ఏ. వైస్ ఛాన్సలర్ ఆచార్య సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య, జె ఎన్ టి యూ ఇంజనీరింగ్ కళాశాల కలికిరి ప్రిన్సిపాల్ ఆచార్య వెంకటేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య త్యాగరాజన్, ఆచార్యులు, బోధన, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

### డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశానికి

## వెబ్ ఆప్షన్స్ నమోదుకు అవకాశం

రాయచోటి జూలై 9 ప్రభాతవార్త




రెండు సంవత్సరాల డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సుకు జరిగిన ప్రవేశ పరీక్ష యందు అర్హత సాధించిన అభ్యర్థులు డైట్‌ల నందు సీటు పొందడానికి ఆన్లైన్ వెబ్ ఆధారంగా ఆప్షన్స్ ఇచ్చుకునేందుకు ఈనెల 9 నుండి 12 వరకు అవకాశం కల్పించడం జరిగిందని ప్రిన్సిపాల్ ఎం.ఆర్.ఎస్. అజయ్ కుమార్ బాబు తెలిపారు. బుధవారం ఉదయం రాయచోటి లోని డైట్ విద్యా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకున్న వారికి సీట్‌లను కేటాయించి 17 నుండి 22 వరకు వారి యొక్క సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయడం జరుగుతుందన్నారు. జూలై 25 వ తేదీ నుండి డైట్ నందు మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభమవుతాయన్నారు. రాయచోటి డైట్ నందు తెలుగు మీడియం నందు 50, ఆంగ్ల మాధ్యమం నందు 50, ఉర్దూ మాధ్యమం నందు 50 సీట్లు ఉన్నాయన్నారు. డిఈఈ సెట్ లో సాధించిన మార్కులు, రిజర్వేషన్ల ఆధారంగా రెండేళ్ల డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కోర్సులో ప్రవేశాలు కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థల ఎంపిక వంటి పూర్తి సమాచారం కోసం రాయచోటి డైట్ నందు సహాయ కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇతర వివరాల కోసం డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డిని సెల్ నెంబర్ 9440246825 నందు సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి, డైట్ లెక్చరర్స్ వైసీ రెడ్డిప్ప రెడ్డి, తిరుపతి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కఠిన చర్యలు తప్పవు

రామాపురం జూలై09, ప్రభాతవార్త

మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రుల పైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని రామాపురం ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన అన్నమయ్య జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రాయచోటి డిఎస్పి సూచనలతో లక్కిరెడ్డిపల్లి సీఐ కొండారెడ్డి ఆధ్వర్యంలో పలు వాహనాలను తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టు పడ్డారని వారికి తగు కౌన్సెలింగ్ ఇచ్చామన్నారు. మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రుల పైన తీవ్రమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## కార్మిక సంఘాల సమ్మె విజయవంతం

సంబేపల్లి జూలై 9 ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా జరుగుతున్న రైతు వ్యవసాయ కార్మిక సంఘాల సమ్మెను బుధవారం జయప్రదం చేసినట్లు ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్ రామచంద్ర సిఐటియు మండల నాయకులు అనసూయమ్మ పద్మజ,తెలిపారు. దేశవ్యాప్త సమ్మె లో భాగంగా సంబేపల్లి మండలంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. వారి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని తెలియజేశారు. కార్మికుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి వీడి తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే అంతవరకు పోరాడతామన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం...

వేంపల్లి: జూలై 09 (ప్రభాత వార్త):

కూటమి ప్రభుత్వం తో నే అభి వరుద్ది సాధ్యం అని జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి కోరారు. బుధవారం వేంపల్లి లోని ఇమామ్ నగర్ లో కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్పగారి శ్రీనివాసులు రెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, వేంపల్లి మండల కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు ఇంటిఇంటికీ కూటమి ప్రభుత్వం లో భాగంగా ఇంటి ఇంటి ప్రచారంలో పాల్గొన్న వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జుగుట్టు రఘునాథరెడ్డి కుటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులను, ప్రజల సంక్షేమం-అభివృద్ధి కోసం చేపట్టిన ప్రతి పని, భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించడం జరిగింది.



## వ్యతిరేక విధానాలు మానుకోవాలి

వేంపల్లి: జూలై 9 (ప్రభాత వార్త)

:కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక,కర్షక విధానాలకు నిరసనగా వామ పక్షాల ఆధ్వర్యం లో దేశ వ్యాప్తంగా జరుగుచున్న సార్వత్రిక సమ్మెలో భాగంగా ఏఐటియుసి ఆధ్వర్యం లో కడప జిల్లా, వేంపల్లి లో ధర్నా జరిగింది. ఈ కార్యక్రమంలో రాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్మికులు, కర్షకులు సమాజానికి వెన్నెముక లాంటి వారిని, వీరి శ్రమను దోచుకోవడం అన్యాయమని తులసి రెడ్డి అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక,కర్షక వ్యతిరేక విధానాలను మానుకోవాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమం లో ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు వెంకట్రాముడు, బ్రహ్మం, ఆంజనేయులు, బాదుల్లా, బాలాజీ, బుజ్జి,ప్రసాద్, చిన్న, కాంగ్రెస్ నాయకులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, నాగరాజు, భాషా,చిన్న ఓబుల్ రెడ్డి, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు రంతుల్లా పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత




**పులివెందుల,జూలై 9, ప్రభాత వార్త:**
పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని భాష్యం పాఠశాల జోనల్ ఇంచార్జ్ ఉమాదేవి పేర్కొన్నారు. పులివెందుల పట్టణంలో బుధవారం వన సంరక్షణ కార్యక్రమం సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులు పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణపై నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ సమతుల్యంగా ఉంటే పకృతి కూడా ఆశించిన ప్రయోజనాలను అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలన్నారు. కనీసము మూడు లేదా నాలుగు సంవత్సరాలు మొక్కలను కాపాడుకుంటే అనంతరం అవి వృక్షాలుగా అవతిరిస్తాయన్నారు. వృక్ష సంపద పుష్కలంగా ఉంటే వర్షాలు కూడా సమృద్ధిగా వస్తాయన్నారు. ఎప్పుడైతే వర్షాలు సమృద్ధిగా వస్తాయో అప్పుడే చెరువులు కుంటలు నీటితో కలకలాడుతా యన్నారు.వాగులు వంకలు కూడా ప్రవహిస్తాయన్నారు. దీంతో భూగర్భ జలాల నీటిమట్టం పెరిగే అవకాశం ఉందన్నారు , తద్వారా రైతులు వివిధ రకాల పంటలు సాగు చేసుకునే వీలు ఉంటుందన్నారు,వ్యవసాయ ఉత్పత్తులు కూడా పెరిగే అవకాశం ఉందన్నారు. కావున పర్యావరణం పటిష్టంగా ఉంటే బహుళ ప్రయోజనాలు సిద్ధి స్తాయన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు షహినా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు, డైరెక్టర్ సాకేత్ రామ్, సీఈవో అనిల్ కుమార్ లు కార్యక్రమం విజయవంతం చేసినందుకు విద్యార్థులను అందించారు.

## సాగుకు సిద్ధం అవుతున్న కేసీ రైతాంగం

**దువ్వూరు, జూలై 09, ప్రభాతవార్త:**
శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా నిండిపోవడంతో కేసీ కాలువకు నీరు ఖచ్చితంగా వస్తాయనే ఆశతో మండలంలోని కేసీ ఆయకట్టు పరిధిలోని రైతులు పంటల సాగుకు సిద్ధం అవుతున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నందు పూర్తిగా నిండటంతో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీశైలం క్రస్ గేట్లను ఎత్తివేశారు. అలాగే కడప-కర్నూలు జిల్లాలకు ప్రధాన నీటి వనరు అయిన కేసీ కాలువకు పోతిరెడ్డిపాడు ద్వారా సోమవారం ఆ జిల్లా మంత్రి నీటిని విడుదల చేశారు. విడుదల చేసిన నీరు బనకచర్ల రెగ్యులేటర్ ఎస్కేప్ ఛానల్ ద్వారా ఆనకట్టకు చేరి అక్కడి నుండి కుందూ నదిలోని కృష్ణా జలాలకు వదిలారు. దీంతో కేసీ కాలువ పరిధిలో సుమారు జిల్లాలో 80వేల ఎకరాల్లో పంట సాగు చేసేందుకు రైతులు సిద్ధం అవుతున్నారు. కుందూ నదిలో వదిలిన నీరు రాజోలి వద్దకు బుధవారం చేరినట్లు తెలిసింది. ప్రస్తుతం రాజోలి ఆనకట్ట వద్ద 1400క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉన్నట్లు కేసీ అధికారులు తెలిపారు. ఏదిఏమైనా గత ఏడాది కంటే 15రోజుల ముందుగా శ్రీశైలం ప్రాజెక్టు నిండిపోవడంతో అలాగే వెంటనే పోతిరెడ్డి పాడు ద్వారా నీరు విడుదల చేయడంతో సుమారు 15రోజులు ముందుగా కేసీ కెనాల్‌కు నీరు వస్తాయని భావిస్తున్నారు. దీంతో రైతులు వరి పంట సాగు చేసుకునేందుకు సిద్ధం అవుతున్నారు.

## మొక్కజొన్న రైతులకు యూరియా కొరత

**దువ్వూరు, జూలై 09, ప్రభాతవార్త:**
మండలంలోని వివిధ రైతు సేవా కేంద్రాల పరిధిలో సుమారు 30వేల ఎకరాల్లో మొక్కజొన్న, వెయ్యి ఎకరాల్లో మినుము పంటను రైతులు సాగు చేశారు. ప్రస్తుతం రెండు పంటలకు యూరియా అవసరం ఉంది. మండలంలో ఎరువుల దుకాణాల వద్ద యూరియా నిల్వలు లేకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రసుత్తం రైతుకు సుమారు 2వేల బస్తాల యూరియా అవసరం ఉంది. దువ్వూరులో యూరియ దొరకకపోవడంతో చాలమర్రి, ప్రొద్దుటూరు తదితర ప్రాంతాలకు అధిక ధరలు చెల్లించి రైతులు తెచ్చుకుంటున్నారు. 270 రూపాయలు అమ్మవలసిన యూరియా బస్తా ప్రస్తుతం 320రూపాయలకు కొనుగోలు చేసి తెచ్చుకుంటున్నారు. రైతులకు అందుబాటులో మండలంలోని రైతు సేవా కేంద్రాలలో యూరియా అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు. ఆ దిశగా వ్యవసాయ అధికారులు చొరవ తీసుకుంటారని ఆశిద్దాం.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి-సీఐ



**రాజుపాళెం, జూలై 09, ప్రభాతవార్త:**
ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఈజీ మని కోసం కేటుగాళ్ల రకరకాల నేరాలకు పాల్పడుతున్నారని వాటిలో సైబర్ నేరాలు చాలా ప్రమాదకరం అని దీంతో పాటు చైన్ స్నాచింగ్, ఒంటరిగా ఉన్న మహిళలను టార్గెట్ చేసుకొని ఇళ్లలో దొంగతనాలకు పాల్పడటం వంటి నేరాల నుండి మనం జాగ్రత్తగా ఉండాలని సీఐ బాల మద్దిలేటి తెలిపారు. మండల పరిధిలోని వెలవలి గ్రామంలో సీఐ బాల మద్దిలేటి, ఎస్ఐ కత్తి వెంకటరమణలు ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ నేరాలు, మట్కా, గుట్కా, గంజాయి, దొంగతనాల పట్ల ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని తెలపడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఎవరైనా అటువంటి వాటికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

## ప్రతి విద్యార్థికు లక్ష్యం తప్పన్సారీ కలిగి వుండాలి



**వేంపల్లె: జూలై 09 (ప్రభాత వార్త):**
ప్రతి విద్యార్థి కు లక్ష్యం తప్పనిసరిగా కలిగి ఉండాలని జిల్లా టీడీపీ అధ్యక్షులు శ్రీనివాసుల రెడ్డి టీడీపీ రాష్ట్ర ఉపాధక్షులు పార్థసారథి లు తెలపారు. బుధవారం స్థానిక నారాయణ పాఠశాల కళాశాల నందు ఆ కళాశాల కరెస్పాండంట్ నారాయణ రెడ్డి ఆధ్యారం లో తల్లి దండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగాఒక పిల్లవాడు బడికి వెళితే, దేశం ఒక అడుగు ముందుకు వెళ్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తులసిరెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలోని గండిరోడ్డు నందు గల నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్ శ్రీనివాసులు రెడ్డి , పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసి రెడ్డి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి పార్థసారధి రెడ్డి , మండల పరిశీలకులు అజ్జుగుట్టు రఘునాథ్ రెడ్డి, మహమ్మద్ షబ్బీర్ , బాలస్వామిరెడ్డి, మండల విద్యాశాఖాధికారి వెంకట్రామిరెడ్డి హాజరయ్యారు. తల్లికి వందనం పథకం అందిన విద్యార్థులు మాతృదేవోభవ అంటూ తల్లి పాదాలకు విధ్యార్థులు పాదాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్. భాస్కర్ రెడ్డి , ఎద్దుల శేషారెడ్డి, జనసేన నాయకులు డాక్టర్ దాసరి రవిశంకర్, నారాయణ ఇనిస్టిట్యూట్ ఉపాధ్యాయ సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆలయం భూముల కౌలు వేలం

**చిన్నమండెం జూలై 9 ప్రభాత వార్త:**
మండల పరిధిలోని దేవగుడి పల్లి గ్రామ సమీపంలో జల్లవాండ్ల పల్లి వద్ద వేలసిన మండెం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి చెందిన వ్యవసాయ భూములకు కార్యనిర్వహణాధికారి కొండారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం ఆలయ ప్రాంగణంలో కౌలు వేలం పాట నిర్వహించారు. ఈ వేలంలో వివిధ గ్రామాలలో ఉన్న భూముల వేలంలో రూ 96500 ఆదాయం లభించింది.

## మెగా సమావేశం విజయవంతం చేద్దాం

**రామాపురం జులై 9 ప్రభాతవార్త**



పాఠశాల వ్యవస్థకే అతి పెద్ద పండుగ రాష్ట్ర వ్యాప్తంగా జులై10 తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశంలో పాల్గొని విజయవంతం చేద్దామని పిలుపు ఇచ్చినా ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర మైనార్టీ కన్వీనర్ Syed mazharulhaq రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో జులై10 తల్లిదండ్రుల ఉపాధ్యాయుల మెగా సమావేశం పాఠశాల మధ్య బంధాన్ని బలోపేతం చేసేందుకు ఇది ఏ కీలక వేదికగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో పాఠశాల బలోపేతానికి విద్యార్థి వికాసానికి సమస్యల పరిష్కారానికి దిక్సూచిగా నిలుస్తుంది అన్నారు. విద్యార్థుల ఉపాధ్యాయుల తల్లితండ్రుల మధ్య ఓ ఆత్మీయ వారధిని నిర్మిస్తుంది దేశంలోనే తొలిసారిగా రాష్ట్ర మంతా ఒకేసారి తల్లిదండ్రుల సమావేశం పండగ వాతావరణం లో నిర్వహించాలని కోరినారు.

## గర్భవతులకు తగు సూచనలు



**యర్రగుంట్ల జులై 9 ప్రభాతవార్త**
మండల పరిధిలోని చిలంకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రధానమంత్రి సురక్ష మాతృతవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు తగు సూచనలు చేశారు.గర్భవతులు ప్రొటీన్స్, కార్బోహైడ్రేట్స్, విటమిన్స్ వున్న ఆహారం, పండ్లు,తీసుకోవాలని,పుట్టే బిడ్డ బరువు పెరుగుతుందని,పుట్టిన అర్ధ గంట సమయం లోపు ముర్రు పాలు తాపించాలని, కిల్కరి కాల్స్ వినియోగించుకోవాలని,రక్త హీనత రాకుండా ఆకుకూరలు, డేట్ ఫ్రూట్స్ తీసుకోవాలని ,ప్రమాదకర గర్వాతులను గుర్తించి చికిత్స ఇస్తున్నామని తెలియ జేశారు.ఈ కార్యక్రమం కు డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ నాగ మునిరెడ్డి మరియు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పార్వతమ్మ,హెల్త్ సూపర్ వైజర్స్ శుభద్రమ్మ,రవి,ఆరోగ్య సిబ్బంది,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోట్లదుర్తి గ్రామంలో పొలం పిలుస్తుంది



**యర్రగుంట్ల జులై 9 ప్రభాతవార్త**
మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ నరసింహారెడ్డి మాట్లాడుతూ పంటలకు ఎరువుల వాడకం గురించి , పురుగు మందు తక్కువ వాడకం కలుగు ప్రయోజనాల గురించి, కంది మరియు మినుముల విత్తనాల రకాల గురించి క్షుణ్ణంగా తెలిపారు. డిపిఎం ఏపీ సీఎం ప్రవీణ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలోని పిడిఎస్ పద్ధతి ద్వారా రైతులు సాగు చేయడం వలన ఎరువుల వినియోగం గురించి క్లుప్తంగా తెలిపారు. ఏవో సృజనా కుమారి మాట్లాడుతూ ప్రస్తుతం అన్నదాత సుఖీభవ సంబంధించిన ఎలిజిబుల్ రైతుల వివరాలు ఆర్ ఎస్కె జాబితాలో ఉంచుతామని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం సంబంధించిన ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామ వ్యవసాయ సలహాకులను సంప్రదించవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోట్లదుర్తి గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ మరియు రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## 5వ ఆవిర్భావ దినోత్సవం..

**కడప కార్పొరేషన్, జూలై 9 ప్రభాతవార్త:**



కడప నగరం బచుం పల్లి బైపాస్ నందు రిలయన్స్ బీపీ మొబిలిటీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జాగరణ మంచ్ రాష్ట్ర యువజన అధ్యక్షులు సింగారెడ్డి కీర్తి చంద్ రెడ్డి, పారిశ్రామిక వ్యక్త కాల్వ సోమ కలానాథ్ రెడ్డి, సాఫ్వేర్ భాను శంకర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా సింగారెడ్డి కీర్తి చంద్ రెడ్డి మాట్లాడుతూ రిలయన్స్ సంస్థ దేశీయంగా గొప్ప సంస్థ అని, జియో బిపి యాక్టివ్ టెక్నాలజీతో కూడిన పెట్రోల్ డీజిల్ తయారవుతుందన్నారు. ఈ టెక్నాలజీ ద్వారా వెహికల్ ఎక్కువ మైలేజ్ అలాగే మెయింటినెన్స తక్కువ అవుతుందన్నారు. ఈ ఇంధనాన్ని ఇతర బంకులతో పోలిస్తే ప్రతి పెట్రోల్, డీజిల్ లీటర్పై డిస్కౌంట్ కలదు అన్నారు. ఈ అవకాశాన్ని వాహనదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాశీనాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్టీసి వన్, టూ డిపోల గౌరవ అధ్యక్షునిగా నాగూర్‌వల్లి

**మదనపల్లె, జులై 9 ప్రభాతవార్త :**



మదనపల్లె ఆర్టీసి వన్, టూ డిపోల గౌరవ అధ్యక్షులుగా టిడిపి నాయకులు నాగూర్‌వలి (సోయాప్‌శీనా)కు అరుదైన గౌరవం లభించింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులుగా రాష్ట్ర అధినాయకత్వం నియమించినట్లు తెలిపారు. ఏపిపిటిడిలో తనకు సముచిత స్థానం కల్పించడంలో రాష్ట్ర రవాణాశాఖామంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆర్టీసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించి ఆర్టీసికి, ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తానన్నారు. ఈ సందర్బంగా పలువురు యూనియన్ నాయకులు ఆయనను అభినందించారు.

## రైతుల సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తోంది

**లక్కిరెడ్డిపల్లి జూలై 09 ప్రభాతవార్త**
రైతుల సమస్యలు తీర్చడానికి ప్రభు త్వం"పొలం పిలుస్తోంధ్ది కార్యక్రమాన్ని చేపడుతుందని మండల వ్యవసాయ అధికారి రాజకుమారి అన్నారు బుధవారం మండలంలోని కురు నూతల, పందిళ్ళపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రంలో రైతులతో సమావేశం నిర్వహించారు లాభసాటి వ్యవసాయంపై వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు రైతులను చైతన్యం చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా పరిధిలో వారానికి నాలుగు గ్రామాలు చొప్పున రైతులతో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాల యందు అన్నదాత సుఖీభవ లబ్ధిదారుల జాబితా ప్రదర్శించడం అయిందన్నారు రైతులు ముందుగా తమ అభ్యంతరాలపై సమీప రైతు భరోసా కేంద్రాలలో వ్యవసాయ సహాయకులను సంప్రదించాలన్నారు అర్హులైన రైతులు వెంటనే ఆధార్ మరియు పాస్బుక్ జిరాక్స్ తీసుకొని వెళ్లాలని తెలియజేశారు అంతేకాకుండా నానో యూరియా నానో డీఏపీ యొక్క ఉపయోగాలు గురించి వాటికి వాడకం గురించి రైతులు వివరించారు క ఈ కార్యక్రమంలో అనూష రైతు భరోసా సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.




## సహకరా బ్యాంకులలో వ్యవస్థాగత మార్పులు చేపట్టాలి

**లక్కిరెడ్డిపల్లి జూలై 09 ప్రభాతవార్త**




సహకారా బ్యాంకులలో వ్యవస్థాగత మార్పులు చేపట్టాలని లక్కిరెడ్డిపల్లి సహకార బ్యాంక్ ఉద్యోగస్తులు బుధవారం ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పాస్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బ్యాంక్ ఉద్యోగస్తులు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు సహకార బ్యాంకులలో ఉద్యోగులను కట్టు బానిసలుగా మార్చే కార్మిక కోటను ఉపసంహరించాలని అశేష హక్కులతో సాధించుకున్న కార్మిక హక్కులపై దాడి ఆపాలన్నారు అంతే కాకుండా సహకారా బ్యాంకుల మౌలిక స్వరూపానికి విరుద్ధమైన బ్యాంకింగ్ రేకులరేషన్ యాప్ట్ 1949కి ఇటీవల చేసిన సవరణలను ఉపసంహరించాలి సహకార బ్యాంకులకు పెట్టుబడి సహాయాన్ని అందించాలి డిఏతో కూడిన పెన్షన్స్ సౌకర్యాన్ని సహకార బ్యాంకు ఉద్యోగులందరికీ అమలు చేయాలి ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 80 (పి) మరియు 194 (ఎన్) లను రద్దు చేయాలి డిజిటల్ నార్మల్ నుండి సహకార బ్యాంకులకు మినహాయింపు ఇవ్వాలని ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పాక్స్ యూనియన్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెకు మద్దతుగా ఎల్ఐసి ఎంప్లాయిస్




ఎల్ఐసి కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న దృశ్యం

**కెవిపల్లి జూలై 9 ప్రభాతవార్త :**
కేంద్ర కార్మిక ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాన్ని నిరసిస్తూ జులై 9 తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా పీలేరు ఎల్ఐసి ఎంప్లాయిస్ మరియు ఏజెంట్లు సమ్మెలో పాల్గొనడం జరిగినది. బ్రాంచ్ సెక్రటరీ శ్రీ రఘురాం మాట్లాడుతూ కార్మికు వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లు మరియు పాలసీలు పై జిఎస్టి మరియు ఖాతాదారుల సేవల మీద చార్జీలు రద్దు చేయాలని, ఇన్సూరెన్స్ వ్యాపారంలో 100 శాతం విదేశీ పెట్టుబడులను ఉపసంహరించాలని, ప్రభుత్వ రంగ సాధారణ భీమా కంపెనీలను విలీనం చేయాలని, తగినంత పర్మినెంట్ ఉద్యోగి నియామకాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో ఐసీఈయూ ప్రెసిడెంట్ మోషే గారు,అమృత రాజుగారు, మల్లికార్జున, నాగేశ్వరరావు,సోము, సుధాకర్ మరియు ఏజెంట్ల లీడర్లు మధు,డి సి ఎస్, చంద్ర రెడ్డి,శంకరయ్య,ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గర్భవతులకు ఉచిత అన్నప్రసాదం

**బ్రహ్మంగారిమఠం, జూలై 09 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతుల కోసం ఉచితంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సేవా కార్యక్రమాన్ని బ్రహ్మంగారి దేవస్థానం ఆధ్వర్యంలో మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భవతుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, శక్తిని, పోషక విలువలను అందించే రుచికరమైన భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సంపత్ కుమార్ మాట్లాడుతూ గర్భిణీలకు అవసరమైన పౌష్టికాహారం అందించడం అభినందనీయ మని మఠం ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ, మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల యువ నాయకులు పూజ శివ యాదవ్, ఇటుకల శ్రీను, గర్భవతులు, మహిళలు, వైద్య సిబ్బంది, మఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ అధికారికి వినతి పత్రం




**రామసముద్రం, జూలై 9 ప్రభాతవార్త**
మండలకేంద్రంలోని తాహాశీల్దారు కార్యాలయ ఆవరణలో తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలంటూ మండలంకు చెందిన అంగన్వాడీ ఉద్యోగులు, ఆశా వర్కర్లు తాహాశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. రెవిన్యూ అధికారికి అంగన్వాడీ ఆశా వర్కర్లు వినతి పత్రంఅందించారు. అంగన్వాడీ ఉద్యోగులు మాట్లాడుతూ సమాన పనికి సమానవేతనం 26 వేలు రూపాయలు చెల్లించి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, దీంతో పాటు లేబర్ కోడ్ రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. చాలిచాలని జీతాలతో జీవనం సాగిస్తున్నామన్నారు. కార్పొరేట్ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని చూస్తున్నారన్నారు. మా సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు ఆశావర్కర్లు, కార్మికులు పాల్గొన్నారు.

## రేషన్‌షాపుల్లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**కురబలకోట, జులై 9 ప్రభాతవార్త :**



చౌకదుకాణాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

రేషన్‌షాపుల్లో నిత్యావసర సరుకుల పంపిణీలో డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకొంటామని సివిస్ డిటి చాణిక్య హెచ్చరించారు. బుధవారం ఆయన కురబలకోట మండలంలోని ప్రభుత్వ చౌకదుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా కురబలకోటలోని 1, 2, 3, 4 మద్దిరెడ్డిగారిపల్లె, చింతమాకుపల్లెలోని చౌకదుకాణాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. స్టాక్ వివరాలను ఆన్‌లైన్‌లో పరిశీలించారు. రేషన్‌షాపుల్లో నిత్యావసరాల స్టాక్ ఉన్న డీలర్లు ఉదయం 8గంటల నుంచి 12గంటల వరకు, సాయంత్రం 4గంటల నుంచి 7గంటల వరకు కార్డుదారులకు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఎలాంటి ఫిర్యాదులు రాకుండా డీలర్లు చౌకదుకాణాల ద్వారా పంపిణీ చేయాలన్నారు.

## గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన ప్రత్యేక అధికారి

**సుండుపల్లె, జూలై 09, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పుల్లారెడ్డి గారి పల్లె వద్ద ఉన్న గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను 9వ తేదీ సాయంత్రం 4.50 గంటలకు మండలం ప్రత్యేక అధికారి. సురేష్ కుమార్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా స్టూడెంట్స్ తో మాట్లాడి ఏ విదంగా విద్య పట్ల శ్రద్ద వహించి చదవాలో పలు సూచనలు మరియు సలహాలు ఇవ్వడం జరిగింది. పాఠశాలలో గల స్టోర్ రూమ్, డార్మిటరీ, టాయిలెట్స్, బాత్రూమ్స్, వంటగది,భోజనశాల, కిచెన్ గార్డెన్ ను సందర్శించి సంతృప్తి చెందడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర నాయుడు పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



## అమ్మవారికి లక్ష కుంకుమ అర్చన

**బద్వేల్ అర్బన్ జూలై 09 ప్రభాతవార్త :**



బద్వేల్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో వెలసిన శ్రీ శ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో ఆషాఢ మాసం పురస్కరించుకొని బుధవారం ఆలయ అర్చకులు ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో తెల్లవారుజామునుండే కనకదుర్గమ్మ అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది, అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ బిజివేముల రవి శంకర్ రెడ్డి, దర్శి సుబ్బరాజా, పూరి బండి అశోక్ కుమార్ రెడ్డి వడ్లపూటీ నాగభూషణం తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్దంగా నిర్వహించారు, కుంకుమ అర్చన కార్యక్రమంలో పలువురు మహిళలు పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు, కనకదుర్గమ్మ అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూలతో చేపట్టిన అలంకారం పలువురు భక్తులను ఆకట్టుకునే విధంగా నిలిచాయి, అమ్మవారి మూలా నక్షత్రం సందర్భంగా ఆలయానికి భక్తులు పోటెత్తారు, ఆలయానికి వచ్చిన పలువురు భక్తులకి కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పైడిమర్రి సుబ్రహ్మణ్యం, రాకేష్ యాదవ్, సురేష్‌తో పాటు పలువురు మహిళలు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లక్ష రూపాయలు నగదు బంగారు అపహరణ

**లక్కిరెడ్డిపల్లి; జూలై 09, ప్రభాత వార్త**
మండలంలోని కోరంపేటలో బుధవారం కొర్లకుంట రామచంద్రయ్య ఇంటిలో చోరీకి గురైనట్లు బాధితులు తెలిపారు సందర్భంగా లక్ష రూపాయల నగదు బంగారు దొంగలు తీసుకొచ్చినట్లు బాధితులు తెలిపారు రామచంద్రయ్య కుటుంబ సభ్యులు పొలం వద్ద మోటారు రిపేరు ఉండడంతో అందరూ అక్కడ వెళ్లి పొలం వద్ద మోటార్ పనులు ప్రిపేర్ చేయిస్తుండగా ఇదే అదునుగా భావించిన దొంగలు గడ్డపారతో తాళం పగలగొట్టి లోపలికి వెళ్లి బంగారు నగదు డబ్బులు అపరిచిపోయినట్లు బాధితుడు తెలిపారు కెమెరాకు ఎస్సై రవీంద్రబాబు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలి



**చిన్నమండెం జూలై 9 ప్రభాత వార్త:**
దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా చిన్నమండెం మండల అంగన్వాడీ కార్యకర్తలు ,హెల్పర్లు హాస్పిటల్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. తహశీల్దార్వ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే లేబర్ కోడ్ రద్దు చేయాలన్నారు.ప్రభుత్వ రంగ సమస్థలను పరిరక్షించాలన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేసారు. డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం ఇచ్చారు.

## పిహెచ్‌సిలో మాత శిశు సంరక్షణ సేవలు

**పీలేరు జూలై 9 ప్రభాతవార్త :**
ఆరోగ్య పరీక్షలతోనే తల్లి బిడ్డ క్షేమమని అందుకు గర్భిణీలు సూచించిన ఆరోగ్య నియమాలు పాటించాలని డా: చంద్రశేఖర్ తల్లులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం పీహెచ్ సి తలుపులలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభయాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు డాక్టర్ చంద్రశేఖర్ ఆరోగ్య సేవలు సూచనలు తెలిజేశారు. రక్త,మూత్ర పరీక్షల సహకారంతో, హిమోగ్లోబిన్ (హెచ్ బి)ఆల్బిమిన్, మరియు అధిక రక్త పోటు, మధుమేహం మొదలగు ఆరోగ్య సమస్యల నిర్ధారించి,అవరమగు సూచన లో భాగంగా మాంసకృతులు, ఆకుకూరలు, క్యాల్షియం, విటమిన్లు, కొవ్వు పదార్థాలు తీసుకోవాలని, కడుపునొప్పి, ఆయాసం, నీరసం, కాళ్లవాపు , జ్వరం, లక్షణాలు ఉన్నట్లయితే ప్రమాదకరంగా భావించి తక్షణమే దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత చికిత్స సలహాలకై సందర్శించాలని తెలిపారు. తర్వాత పి హెచ్ సి లో లాబ్ టెక్నీషియన్ కుమార్ సహకారంతో,28 మంది గర్భిణీలకు బ్రెడ్లు పండ్లు పాలు పంపిణీ చేయడమైనది. కార్యక్రమంలో డిప్యూటి హెచ్ ఇఒ కొండయ్య, పర్యవేక్షకులు కృష్ణయ్య, కుసుమ, ల్యాబ్ టెక్నీషియన్ కుమార్, ఏఎన్ఎం ఫామున్ని సా, నాగవేణి, సిహెచ్ఒ కుముదా, ఆశా కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## విద్యాసామాగ్రి వితరణ

**బద్వేల్ అర్బన్ జూలై 09 ప్రభాతవార్త :**
బద్వేల్ పట్టణంలోని సురేంద్ర నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తిరుమల ట్రస్ట్ బెంగళూరు వారి సహకారంతో బుధవారం ఎఫ్ఆర్ఓ కే,యం, నయమ్ అలీ, డి.ఆర్. వో శేషయ్య, ఎఫ్ఎస్ఓ ఖాజావలి ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె,వి సుబ్బారావు ఆవోపా సెక్రెటరీ నాగేశ్వరరావు, తుమ్మలపెంట సురేష్ బాబు, లచేతుల మీదుగా పలువురికి విద్యాసామాగ్రి అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎఫ్ఆర్ఓ, డిఆర్ఓ శేషయ్య, కుపాఠశాల పీ, యస్ హెచ్ఎం సుబ్బరాజ, హైమావతి, రూత్ హెప్సిబా, నందకిషోర్ రెడ్డి పలువురు శాలువాతో వారిని సత్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సిబ్బంది షాజహాన్, మున్న పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

**బద్వేలు అర్బన్, జులై 9, ప్రభాతవార్త**
బద్వేల్ మున్సిపాలిటీ పరిధి 31వ వార్డు సురేంద్రనగర్ లో ఉండే వైఎస్ఆర్సిపి ముఖ్య కార్యకర్త పసుపుల ప్రసాద్ సోదరుడు పసుపుల వెంకటరత్నం ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్సీ బీసీ గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ సుధ,వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిత్య రెడ్డిలు వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు .అంతేకాక వారి ఆదేశాల ప్రకారం, వారి సూచనలతో బూత్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈగ యద్దా రెడ్డి" ఆధ్వర్యంలో జిల్లా మున్సిపాలిటీ విభాగం ఎగ్జిక్యూటివ్ మెంబర్ బిజీవేముల లక్ష్మిరెడ్డి, పార్టీ కార్యదర్శి గాజులపల్లి పోలిరెడ్డి, వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు ఊటుకూరు రామచంద్ర యాదవ్ , ఈగ రవీంద్రనాథ్ రెడ్డిలు కుటుంబానికి25000/ ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చడంతో పాటు ఆ కుటుంబానికి వైసిపి సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలియజేసి ధైర్యం చెప్పారు.

## మెగా పేరెంట్స్‌డేకు తల్లిదండ్రులకు ఆహ్వానాలు

**సుండుపల్లి, జులై 09, ప్రభాతవార్త:**
గురువారం నిర్వహించే మెగా పేరెంట్స్ మీటింగ్ కు హాజరు కావాలని మండల విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో నిర్వహించే తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశానికి ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు తప్పకుండా హాజరుకావాలని బుధవారం మండల పరిధిలోని జి కె రాచపల్లె లో ఎం ఈ ఓ 2 రవీంద్ర నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మహబూబ్ జాన్, ఉపాధ్యాయులు విద్యార్థుల తో కలిసి జి కె రాచపల్లె లో ప్రతి ఇంటి కి వెళ్లి ఆహ్వానించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం వుంటుందని తెలిపారు విద్యార్థులు మధ్యలో బడి మానివేయడానికి కారణాల గురించి తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు.

## సౌమ్యనాథుని దర్శించుకున్న ఎంపీ

**రాజంపేట జూలై 9 ప్రభాతవార్త:**
జిల్లాలోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సౌమ్యనాథ స్వామిని బ్రహ్మోత్సవాల సందర్బంగా బుధవారం రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి స్వామిని దర్శించుకున్నారు. ఆయనతోపాటు అన్నమయ్య, రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్ నాథ్ రెడ్డి, నందలూరు ఎం.పీ.పీ మేడా విజయ భాస్కర్ రెడ్డి లతో కలిసి స్వామి దర్శనానికి రాగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకారు. అలా అర్చకులు వీరికి స్వామి ప్రసాదాన్ని అందజేశారు.

# కార్మికులందరికి కనీస వేతనం 26,000 ఇవ్వాలి

ఎర్రగుంట్ల జులై 9 ప్రభాతవార్త

కార్మిక హక్కులు కాలరాసే కొత్తగా చేసిన నాలుగు కార్మిక చట్టాలు రద్దు చేయాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని సమాన పనికి సమాన వేతనం కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మంజుల డిమాండ్ చేశారు. బుధవారం దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా అంగనవాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యర్రగుంట్ల తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు రోజురోజుకు పని వారం పెరిగిపోతుంది తప్ప వేతనం మాత్రం పెరగలేదన్నారు. స్కీం వర్కర్లు అయిన అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం పథక కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సంక్షేమ పథకాలు వీరికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి నాయకులు వి గంగా సురేష్ మాట్లాడుతూ నిరుద్యోగం, పేదరికం ఆర్థిక సమానుదలు రోజురోజుకు పెరుగుతున్నాయని సంపద కేవలం కొంతమంది చేతుల్లో మాత్రమే ఉందన్నారు ప్రభుత్వ సంస్థలు ఆస్తులను ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేటు




వ్యక్తులకు దారాదత్తం చేస్తుందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి శరత్ సంఘీభావం తెలిపారు అనంతరం తహసిల్దార్ శోభన్ బాబు కి వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు పార్వతి, భారతి, రజిని తులసి, తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధన కోసం అంగన్వాడి వర్కర్లు ర్యాలీ



రామాపురం జులై 9 ప్రభాతవార్త

తమ కోర్కెల సాధన కోసం అంగన్వాడీ వర్కర్లు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్ల కోడరేవరకు ర్యాలీ నిర్వహించి అనంతరం మానవహారంగా ఏర్పడి తమ కోర్కెల సాధన కోసం నినాదాలు చేశారు ప్రధానంగా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 25000 ఉండాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని వారు డిమాండ్ చేశారు సిఐటియు జిందాబాద్ తమ డిమాండ్లను పరిష్కరించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సుపరిపాలనకు తొలి అడుగు



రామాపురం జులై 9 ప్రభాతవార్త

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి సూచనల మేరకు, రామాపురం మండలం నీలకంఠ రావు పేట గ్రామం బూతు నెంబర్ 40,41.. యూనిట్ ఇంచార్జ్ మహబూబ్ బాషా, మరియు భూత్ ఇన్చార్జులు గ్రామ నాయకులు, పెంచల్ రెడ్డి ,కృష్ణయ్య, పావన్న, నజీరుద్దీన్, వెంకటరమణ, శివయ్య రామకృష్ణ ,రాజా, బసయ్య, మరియు కార్యకర్తలు పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, ఏడాదికాలంగా నెరవేర్చిన హామీలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు పార్టీ గ్రామకార్యకర్తలు పాల్గొన్నారు.

## పొలంబడి ద్వారా మరిన్ని లాభాలు




రైల్వేకోడూరు రూరల్, జులై 9 ప్రభాతవార్త

జిల్లాలో నిర్వహిస్తున్న పొలం పిలుస్తుంది కార్యక్రమం ఎంతో రైతులకు ఉపయోగపడుతుందని జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ అన్నారు. బుధవారం రైల్వేకోడూరు వ్యవసాయ కార్యాలయాన్ని ఆయన పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ రైతుల కోసం పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం రైతులకు ఉపయోగపడుతుందని ప్రతి ఒక రైతు ఈ కార్యక్రమంలో శ్రద్ధగా పాల్గొంటే పంటలకు వచ్చే చీడ పీడల నుండి రక్షించుకోవచ్చని ఆయన తెలియజేశారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేసుకుని తద్వారా నూతన ఆధునికరణతో కూడిన పంటలను పండించుకుని అధిక దిగుబడులను పొందవచ్చునని ఆయన రైతులకు సూచించారు. ప్రతిష్టాత్మకంగా రైతుల కొరకే పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది అందులో ప్రతి వ్యవసాయ రైతుకు మరింత లాబదాయకంగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఆయన రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు వ్యవసాయ సహాయ సంచాలకులు మణి, వ్యవసాయ అధికారి సందీప్ శ్రీరాములు రైతులు పాల్గొన్నారు.

## సత్రం వీధిలో సుపరిపాలన తొలి అడుగు

యర్రగుంట్ల జులై 09 ప్రభాతవార్త



ప్రతి ఇంటికి సంక్షేమం అందాలన్నా సీఎం చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశంతో ముందుకెళుతూ, ప్రజలు మెచ్చేలా కూటమి పాలన సాగుతుందని తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ ఆదేశాల మేరకు బుధవారం ఎర్రగుంట్ల మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డ్ సత్రం వీధిలో సుపరిపాలన తొలిఅడుగు కార్యక్రమంలో నాలుగవ వార్డు ఇంచార్జ్ జగదీష్ రెడ్డి, కుటుంబ సాధికారిక సమితి ఇంచార్జ్ వీరి వెంకటేష్, బూత్ ఇంచార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి, పుల్లారెడ్డిలు కలిసి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటా తెలియజేస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం సువరిపాలన అందిస్తుందన్నారు. ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటం ప్రభుత్వం చేసిన సంక్షేమాన్ని, అబివృద్ధిని వివరించారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో బ్యాంకు ఉద్యోగులు

ప్రొద్దుటూరు అర్బన్, జూలై 9 ప్రభాతవార్త:

దేశవ్యాప్తంగా 11 కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ప్రొద్దుటూరులో భారత బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు బ్యాంకు ఉద్యోగుల సమన్వయ కమిటీ, ఎఐటియుసి మరియు మిగిలిన సంఘాలతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వ బ్యాంకులు మరియు ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మరియు ప్రభుత్వ రంగ సంస్థలలో నూరు శాతం ఎఫ్డిఐ లను వ్యతిరేకిస్తూ భారీ ఎత్తున రాస్తారోకో చేసారు. దీనికి సభ్యులు రామయ్య ప్రవీణ్ కుమార్,సుధాకర్, పవన్, సుబ్బరాయుడు పాల్గొన్నారు.




## కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



ముద్దనూరు. జూలై 09. ప్రభాతవార్త:

కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం పట్టణములోని తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ అలీ ఖాన్ కు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రాష్ట్ర అంగన్వాడీ వర్కర్స్ మరియు హెల్పర్స్, సిఐటియు పిలుపు మేరకు అంగన్వాడి వర్కర్స్ అధ్యక్షురాలు కళావతమ్మ అందజేశారు. కార్మిక వర్గాన్ని కార్పొరేట్లకు బానిసలుగా మార్చే చట్టాలను రద్దు చేయాలని, ఎన్నికల హామీలలో భాగంగా అంగన్వాడీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి 26వేల రూపాయలు కనీస వేతనం ఇస్తూ సంక్షేమ పథకాలకు అర్హులుగా గుర్తించాలని మరిన్ని డిమాండ్లతో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రమీల, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం మానుకోవాలి

కడప కార్పొరేషన్, జూలై 9 ప్రభాతవార్త:



డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం మానుకోవాలని, వర్శిటీకి తక్షణమే కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతులు లభించేలా చూడాలని వైయస్సార్ టియుసి కడప నగర అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం కడపలో యూనివర్శిటీలో విద్యార్థులు చేస్తున్న ఆందోళనకు వైయస్ఆర్ టియుసీ మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్నా కనీసం వీసీకిగానీ, కూటమి ప్రభుత్వం చీమకుటినట్లు లేదన్నారు. వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైనార్ట్స్ యూనివర్శిటీ విద్యార్థులు కోరుతున్న విధంగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలన్నారు. యూనివర్శిటీని రద్దుకు పాల్పడిన, లేదా ఇక్కడి నుంచి తరలించాలని చూసిన ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ టియుసి జిల్లా అధ్యక్షులు మల్లూరు జాషువా నాయకులు సంపత్ చైతల్య పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సమ్మె



పీలేరులో కార్మికుల సమ్మె సందర్భంగా చేపట్టిన ర్యాలీ

పీలేరు జులై 9 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పీలేరులో కార్మిక సంఘాలు సమ్మెలో పాల్గొన్నాయి. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో వివిధ కార్మిక సంఘాలు ముందుగా సమావేశం అయ్యాయి. కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గ్రామపంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి. వెంకట్రామయ్య, సిపిఎం, సిపిఐ నాయకులు వెంకటాద్రి, శ్రీనివాసులు, నరసింహులు, సిఐటియు, ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు సంయుక్తంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న చట్టాలు, హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాయడాన్ని ఖండించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు జోరుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బీవీ రమణ, వెంకటరమణ, చిట్టెమ్మ, సరోజమ్మ, సుబ్బలక్ష్మి, రాజేశ్వరి, అశోక్, ధన భాగ్య, ప్రతాపరెడ్డి, శాంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## బొలెరో లారీ ఢీకొని మహిళలకు స్వల్ప గాయాలు

ముద్దనూరు. జులై.09 ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిలో బుధవారం తెల్లవారుజామున ప్రమాదవశాత్తు ముందు వెళ్తున్న లారీ సడన్‌గా బ్రేక్ వేయడంతో వెనక వస్తున్న బొలెరో వాహనం ఢీకొన్న ఘటనలో ఇరువురు మహిళలకు బొలెరో వాహన డ్రైవర్‌కు మరో వ్యక్తికి స్వల్ప గాయాలు అయినట్లు స్థానికులు పేర్కొన్నారు. హుటాహుటిన 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు 108 సిబ్బంది ఈఎంటి శివశంకర్, పైలెట్ సుబ్రహ్మణ్యం తెలిపారు.

## బీమా చట్టాల సవరణ బిల్లు తీసుకురావడం అన్యాయం

రాజంపేట జులై9 ప్రభాతవార్త:

ప్రభుత్వ రంగ సంస్థలను, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ విధానాలను తక్షణం విడనాడాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం రాజంపేట బ్రాంచి అధ్యక్షులు పి.సుభాష్ చంద్రకార్యదర్శి జి.రామక్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు. అధ్యక్షులు పి.సుభాష్ చంద్ర..ఆధ్వర్యంలో స్థానిక బ్రాంచి కార్యాలయం ఎదుట దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన సమ్మె కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో బీమా చట్టాల సవరణ బిల్లును ప్రవేశపెట్టనున్నారని, ఈ ఆలోచన విరమించాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో ప్రభుత్వం తన వాటాలను ఉపసంహరించుకునే కార్యక్రమం మరోమారు చేపట్టనున్నదని, దీని వల్ల సంస్థకు, పాలసీదారులకు ఏ రకమైన ప్రయోజనం లేదని అన్నారు. బీమా ప్రీమియంలపై భారంగా మారిన 18 శాతం జీఎస్టీని తగ్గించాలని ఆయన కోరారు. దేశంలో రాజస్థాన్, మరో నాలుగు రాష్ట్రాలు కొత్త పెన్షన్ విధానానికి స్వస్తిపలికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని, ఎల్ఐసిలో కూడా అందరికీ పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని కోరారు. ఎల్ఐసి ఉద్యోగుల సమ్మెకు సంఘీభావంగా లియాఫీ నాయకులు ఎం.శంకరరెడ్డి, ఏ.వి.సుబ్బయ్య మాట్లాడారు.ఈ సమ్మె కార్యక్రమం లో యూనియన్ నేతలు జి.చంద్రమోహనరెడ్డి, గంగాధర్, రాఘవేంద్ర, రాంప్రసాద్, రామచంద్రారావు, మహబూబ్ బాషా, ఖాదరబాషా, లక్ష్మినారాయణ, కీర్తన, విజయమోహనరెడ్డి, ప్రదీప్ కుమార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



## కనీస వేతనాల కోసం నిరసన




పెనగలూరు జులై 9 ప్రభాతవార్త

మండలంలో పనిచేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ సేవకులు బుధవారం సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి మద్దెల ప్రసాద్ అధ్యక్షతన కనీస వేతనాల కోసం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎంఈఓ కార్యాలయప్రాంగణము నుండి మూడు రోడ్ల కూడలి వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ చేపట్టారు అనంతరం రెవెన్యూ కార్యాలయానికి వెళ్లి తాసిల్దారు అమరేశ్వరికి వినతి పత్రం ఇచ్చారు. తమకు గౌరవ వేతనం వద్దని కనీస వేతనం అమలు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను నాలుగో తరగతి ఉద్యోగులు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాకాటి ఉమామహేశ్వరి, చంద్రకళ వీఆర్ఏల మండల అధ్యక్షుడు కార్యదర్శులు రాంబాబు ఎం జయరాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం టిడిపి లక్ష్యం



పెద్దమండెం జులై 9 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమం సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చి నా ప్రభుత్వం లక్ష్యమ తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జ్ జై చంద్ర రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాపేపల్లిలో ఇంటింటికి తిరుగుతూ టిడిపి సంవత్సర పాలనలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పై విచారించారు గత ప్రభుత్వంతో పోలిస్తే టిడిపి కూటమి ప్రభుత్వమే బాగుందని ప్రజల్లో విశ్వాసం నెలకొంది గ్రామ ప్రజలు జై చంద్ర రెడ్డికి హారతులు ఇచ్చి బ్రహ్మరథం పట్టు సంక్షేమ పథకాలు అందని వారికి కారణాలు తెలుసుకొని వాటిని తిరిగి తెప్పిస్తామని హామీ ఇచ్చారు తల్లికి వందనం దీపం పథకం 4000 పెన్షన్ త్వరలో రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం అలాగే ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేపడుతున్నట్లు చెప్పారు. అనంతరం లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భోజన వసతిని పరిశీలించే అందరితో మాటామంతి రావించారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సిద్ధవరం ప్రసాద్ ఎంతమంది టిడిపి నాయకులు బీటెక్ సుమన్ గల్లా నారాయణ చంద్రారెడ్డి గంగాధర మహీంద్రా చింటూ సీతాపతి నాగేశ్వర్ రెడ్డి నాయకులు పాల్గొని జయప్రదం చేశారు

## ఐసిటియు కార్మికుల నిరసన



పెద్దమండెం జూలై 9 ప్రభాతవార్త

మండలంలోని ఐసిటయు కార్మికులు తమ న్యాయమైన కోరికలను తీర్చాలని నిరసన వ్యక్తం చేశారు బుధవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం నుండి నిరసన ర్యాలీగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని అన్నారు సమాన పనికి సమాన వేతనం లేబర్ కోర్స్ రద్దు చేయాలని కనీస వేతనం 26 వేలకు పెంచాలని ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలని అలాగే ఫేస్ యాప్ తొలగించాలని వ్యక్తం చేశారు ఫేస్ ఆఫ్ ద్వారా చాలా సమస్యలు ఎదుర్కొంటున్నామని సర్వర్ పని చేయకపోవడంతో ఫేస్ను గుర్తించడంలో పొరపాట్లు జరుగుతున్నాయని మహిళలకు పిల్లలకు అందించాల్సిన పోషక ఆహారం అందడం లేదన్నారు కావున కేసీఆర్ను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తమ న్యాయమైన కోరికలను వెంటనే పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమంలో సంఘమిత్రలు వివో లీడర్ల అంగన్వాడి హెల్పర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు భీమా గురించి అవగాహన




మైదుకూరు, జులై 09, ప్రభాతవార్త:

మండలంలోని గంజికుంట రైతు సేవా కేంద్రం పరిధిలోని గంజికుంట మరియు లెక్కలవారిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు .మండల వ్యవసాయ అధికారి ఈ.బాల గంగాధర్ రెడ్డి, మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. అన్నదాత సుఖీభవ పథకం అమలు గురించి వివరించడం జరిగింది. జింక్ సల్ఫేట్, జిప్సం 50 సబ్సిడీపై పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.ఖరీఫ్ సీజన్ కి సంబందించి అందరు పంటలు వేసిన తర్వాత మీ యొక్క ఆర్ఎస్‌కెలో పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని రైతులకు సూచించారు.ఇతర పథకాల గురించి రైతు సేవా కేంద్రం అందించే సేవలు 80 సబ్సిడీ పై కిసాన్ డ్రోన్ పంపిణీ వంటి ప్రయోజనాలు వివరించారు. నోటిఫైడ్ పంటలకు పంటల భీమా చెల్లించాలని ప్రతి రైతు పంటల భీమా గురించి అవగాహన పొందాలని. బ్యాంకులో రుణాలు పొందని రైతులు ఆయా గ్రామాల రైతు సేవ కేంద్ర సిబ్బందిని సంప్రదించి వారిచే పంట ధృవీకరణ పత్రం తీసుకొని భూమి పాసుబుక్, ఆధార్ కార్డు మరియు బ్యాంక్ పాస్ బుక్ తీసుకుని మీ సేవ కేంద్రంలో సమర్పించి పంటల బీమా పీఎం అమోంట్ పే చేయాలన్నారు. ఫసల్ బీమా పథకం పంట నమోదు లింకు చేయబడిందని పంట నమోదు కాకపోతే అసలు బీమా పథ కం వర్తించదని రైతులు గమనించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది సహాయకులు, గ్రామ రైతులు హాజరు కావడం జరిగింది.

## లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలి

లక్కిరెడ్డిపల్లి జూలై 09 ప్రభాతవార్త

దశాబ్దాలుగా పోరాడి సాధిం చుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ చట్టాల్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలు ఆధ్య క్షురాలు సుకుమారి డిమాండ్ చేశారు బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం నుండి మూడు రోడ్ల వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం తీసుకువస్తున్న నాలుగు లేబర్ కోడ్ చట్టాలు కార్మికుల శ్రమను కార్పొరేట్, పెట్టుబడిదారుల కు దోచిపెట్టేదిగా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సెక్టర్ లీడర్లు శారదా. శ్రీవాణి. రుక్మిణి. శిరీష. నాగమణి. అనీషా అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.




## ఇద్దరు న్యాయవాదులు దుర్మరణం

### ఆరుగురికి గాయాలు

రాజంపేట, జూలై9 ప్రభాతవార్త



సుబ్రహ్మణ్యం



రాజగోపాల్

ఓ కేసు వాదించేందుకు కోర్టుకు వచ్చిన ఇద్దరు న్యాయవాదుల ప్రయాణం విషాదంగా ముగిసింది. కోర్టుపని ముగించుకుని తిరిగి వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు న్యాయవాదులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. వివరాల్లోకి వెళితే...తిరుపతికి చెందిన మాచుపల్లి సుబ్రహ్మణ్యం యాదవ్ ( 65 ), పీలేరు కు చెందిన నూలివేటి రాజగోపాల్ ( 63 ), కుమార్ స్వామిలు రాజంపేట కోర్టులో ఓ విడాకుల కేసు వాదించేందుకు వచ్చారు. కోర్టు పని ముగించుకొని న్యాయవాదులు తిరిగి తిరుపతికి కారులో బయల్దేరారు. జాతీయ రహదారిలోని అశోక్ గార్డెన్స్ కళ్యాణ మండపం వద్ద తిరుమల అదృష్టం ముగించుకుని రాయచూరుకు కుటుంబ సభ్యులతో వెళ్తున్న వంగాల వెంకటేశ్వర్ రెడ్డి కారు న్యాయవాదుల కారును ఢీకొంది. ప్రమాదంలో ఇద్దరు న్యాయవాదులు అక్కడికక్కడే మరణించారు. ప్రమాదం నడిరోడ్డుపై జరగడంతో జాతీయ రహదారిపై రాకపోకలు స్తంభించాయి. సమాచారం తెలుసుకుని వెంటనే రంగంలోకి దిగారు. రెండు కార్లలో ఉన్న ఆరు మందికి తీవ్ర గాయాలు కావడంతో వారిని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రాథమిక చికిత్స కోసం 108 లో తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దుకాణాలను పరిశీలన

లక్కిరెడ్డిపల్లి : జులై 09 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు లక్కిరెడ్డిపల్లి మండల కేంద్రంలోని పాఠశాలలకు సమీపంలో ఉన్న చిన్న చిన్న దుకాణాలను బుధవారం ఎస్సై రవీంద్రబాబు తన సిబ్బందితో కలిసి తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో పాఠశాలల సమీపంలో చిన్నారులకు హానికరమైన తినుబండారాలు, పదార్థాలు, పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణాలను గుర్తించి వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుని జరిమానాలు విధించారు. పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని హానికర పదార్థాలు విక్రయించే దుకాణాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఇటువంటి ప్రత్యేక డ్రైవ్స్ ఎప్పటికప్పుడు కొనసాగుతాయని ఎస్ఐ రవీంద్రబాబు తెలిపారు. ఎక్కడైనా పాఠశాలకు సమీపంలో హానికర పదార్థాలు , పొగాకు ఉత్పత్తులు అమ్మినట్లు తెలిస్తే పోలీసు వారికి ప్రజలు సమాచారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బందార్ల పల్లెలో సుపరిపాలన పై విస్తృత ప్రచారం



తంబళ్లపల్లె జూలై 9 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె మండలం రేణుమాకులపల్లి పంచాయతీలోని బంధార్లపల్లె తో బాటు పలు గ్రామాలలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం ఏడాదిలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను టిడిపి నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బుధవారం తంబళ్లపల్లె ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మధుకర్ రెడ్డి, రాధాకృష్ణ శెట్టి ల ఆధ్వర్యంలో ఇంటింటికి అభివృద్ధి కరపత్రాలను పంచుతూ సంక్షేమ పథకాలు అందాయా లేదా విచారించి సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామచంద్ర, తెలుగు యువత నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నరసింహులు, మాదవరెడ్డి, శివారెడ్డి, భయ్యా రెడ్డి, గండు రెడ్డప్ప నాయకులు పాల్గొన్నారు.

## మొహర్రం వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి

పులివెందుల, జూలై 9, ప్రభాత వార్త:



పులివెందుల పట్టణంలోని జెండామాను వీధి నందు త్యాగానికి ప్రతీక అయిన మొహర్రం పండుగ వేడుకల్లో శాసన మండలిసభ్యులు భూమిరెడ్డిరామగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మస్తాన్ వల్లి పీర్లను ఆయన దర్శించుకున్నారు. ఎమ్మెల్సీ కి జెండమాను వీధి ముస్లిం సోదర, సోదరీమణులు ఘనంగా స్వాగతం పలికారు.సాంప్రదాయ పద్ధతులలో మసీదులో మత పెద్దలతో కలసి ఎమ్మెల్సీ ప్రత్యేక ప్రార్థనలు చేసారు. అనంతరం జెండమను వీధిలోనీ ప్రజలందరికీ మొహరం పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో బొజ్జా మైసూరా రెడ్డి, గంగిరెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, జ్ఞానేశ్వర్ నాయుడు,షైక్ గౌస్ బాషా, షైక్ ఫయాజ్, షైక్ బాబువల్లి, షైక్ బావాజీ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన జబ్బల శ్రీనివాసులు

మదనపల్లె, జులై 9 ప్రభాతవార్త :



రాష్ట్ర అధ్యక్షున్ని సత్కరిస్తున్న దృశ్యం

భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్.మాదవ్‌ను బుధవారం విజయవాడ బిజెపి కార్యాలయంలో రాష్ట్ర కురబసంఘం అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సత్కరించి నూతనంగా అధ్యక్షులు అయిన సందర్భంగా అభినందించారు. అనంతరం రాష్ట్ర మంత్రి మధుకర్‌జీని సత్కరించారు. రాష్ట్రంలో బిజెపి ఓబిసిలకు ఎంతో న్యాయంచేస్తోందని భవిష్యత్తులో కూడా ఓబిసిలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు బిజెపి నేతలు భవనేశ్వర్‌సత్య, బండి ఆనంద్, ఓబిసి అధ్యక్షులు గోపి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీల ఆందోళన.




తంబళ్లపల్లె జూలై 9 ప్రభాతవార్త :

తంబళ్లపల్లె ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీలు సిఐటియు ఆధ్వర్యంలో తమ సమస్యల పరిష్కారానికి బుధవారం నిరసన ర్యాలీతో పాటు ఆందోళన చేపట్టారు. ఉదయం క్రాస్ రోడ్ నుండి తంబళ్లపల్లె పురవీధుల్లో ర్యాలీతోపాటు వైయస్సార్ సర్కిల్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ యూనియన్ మహిళా నేత సులోచన మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం26000 చెల్లించాలని, లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలు పరిరక్షించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## నేడు పెనుగొండ బాబయ్య స్వామి జాతర

ముద్దనూరు. జూలై 09. ప్రభాతవార్త:

మండల పరిధిలోని మంగపట్నం గ్రామంలో గురువారం నాడు పెనుకొండ బాబయ్య స్వామి జాతర ఘనంగా నిర్వహిస్తున్నట్లు గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. తెల్లవారుజామున ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం స్వామి వారి నీ గ్రామంలో ఊరేగింపు కార్యక్రమము చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండలం మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.

# నాలుగు లేబర్ చట్టాలను రద్దు అయ్యేంత వరకు పోరాటం ఆగదు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సమ్మెలో భాగంగా. రాజంపేటలో కార్మిక సంఘాలన్నీ అంగన్వాడి. భవన నిర్మాణం కార్మిక సంఘం. మున్సిపల్ కార్మికులు. ఆటో ఆశా ఆర్టీసీ హాస్టల్ వర్కర్స్, వీఆర్ఏ, ఎలక్ట్రికల్ యూనియన్, హాస్టల్ వర్కర్స్, హమాలి యూనియన్ కూడా తమ విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. ఈ సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు పలికింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిపి మహేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేల్ రవికుమార్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గాలి చంద్ర, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్, మున్సిపల్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి పివి రమణ, అంగన్వాడి జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం ఈశ్వరమ్మలు మాట్లాడుతూ బిజెపి మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత కార్మిక చట్టాలన్నింటినీ రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొస్తున్నారని, లేబర్ కోడ్‌లు అమలు చేస్తే కనీసం కార్మికులు తమ సమస్యలపై నిరసన కూడా తెలియజేసే అవకాశం కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నాటి కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మికుల పని గంటలను సైతం పెంచుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మిక సంఘాల హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. 73 షెడ్యూల్లోని కార్మికులు మునిసిపల్ అంగన్వాడి ఆశా తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కాక, ఉద్యోగ భద్రత లేక చిరు ఉద్యోగులు తీవ్ర




ఇబ్బందులకు గురవుతున్నారని వీరి సమస్యలపై నిరసన తెలుపుకొనే అవకాశం కోల్పోతారని,ఇది ఒక రకంగా దేశంలో నిర్బంధ నిరంకుశ విధానాలను అవలంభించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ఆటో, హమాలి, వీధివిక్రయ కార్మికులకు సంక్షేమ బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ, సిఐటియు నాయకులు వెంకటయ్య నరసింహులు, పరమేగారి సుబ్రహ్మణ్యం, రమణ, దస్తగిరి, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ పీసీ శేఖర్, చలపతి, శివ, ఓబయ్య, ప్రసాదు, లక్ష్మీదేవి, విజయమ్మ, అమరావతి, శంకర్, పెంచలయ్య, లక్ష్మీకర్ రెడ్డి, సుబ్బరాయుడు, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పట్టా అందుకున్న యువకుడు

చిట్వేలు జులై 09 ప్రభాతవార్త

మాలేమార్పురం గ్రామానికి చెందిన యువకుడు వల్లెం సుబ్రహ్మణ్యం డాక్టరేట్ పట్టా అందుకున్నాడు. ఫిజికల్ ఎడ్యుకేషన్ స్పోర్ట్స్ సైన్సెస్ విభాగంలో ఫిట్నెస్ అండ్ ఫిజియోలాజికల్ అండ్ వెరైబుల్ అమోంగ్ ఉమెన్ వాలీబాల్ ప్లేయర్స్ పై గుంటూరు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుంచి పీహెచ్డీ పట్టా పొందాడు. ప్రొఫెసర్ పి పి ఎస్ పాల్ కుమార్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాల నుంచి సమగ్రమైన విషయాలను అవగాహన చేసుకుని అనేక విషయాలు పై పట్టు సాధించి విజయం సాధించారు. ప్రస్తుతం ఇతను తిరుపతిలోని పద్మావతి విశ్వవిద్యాలయంలో అకాడమిక్ కన్సల్టెంట్ గా ఉద్యోగం చేస్తున్నాడు. డాక్టరేట్ పట్టా సాధించిన సుబ్రహ్మణ్యం ను విద్యావంతులు, గురువులు స్నేహితులు మండల ప్రజలు అభినందించారు.




# న్యాయం జరిగేటట్టు చూస్తాం



లక్కిరెడ్డిపల్లి : జులై 09 ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లిలోని జాతీయ రహదారికి రోడ్డు ఇరువైపులా ఇల్లు స్థలాలు కోల్పోయిన వారికి తగనంత న్యాయం జరిగేటట్టు చూస్తామని టిడిపి నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి లోని ఇల్లు కోల్పోయిన వారి ఎన్‌హెచ్ఎస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఎస్ అధికారులు ఇచ్చిన కొలతల కన్నా ఎక్కువ ఇల్లు కూలగొడుతున్నారని దీనికి తోడు ఇంటికి నష్టపరిహారం తగినంత ఇవ్వలేదని ఇచ్చిన ఫలితాలు కన్నా ఎక్కువ పగలగొట్టారని వాపోయారు. ఇంకా కొంతమంది ఇంతవరకు రోడ్డుకు ఇల్లు కోల్పోయిన వారికి పరిహారం అందడం లేదని లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఇంకా ఎవరెవరికి పరిహారం అందాలో వారికి పరిహారం అందేటట్లు చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఇన్చార్జి యనమల మదనమోహన్, బీజేపీ మండల అధ్యక్షుడు కొండూరు వెంకట్రామ రాజు, టిడిపి యువ నాయకులు ఆరిఫ్, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి షఫీ నాయక్, మండల టిడిపి యూత్ ప్రెసిడెంట్ పకీరప్ప, శ్రీనివాసులు, శివ, వెంకటేశ్వర్లు, కావలి ఆంజనేయులు, రామచంద్ర, మసూద్, జే కే రెడ్డి, డీలర్ అన్వర్, గురు స్వామి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది



రాయచోటి జూలై 9 ప్రభాతవార్త

చిన్ననాటి నుండి విద్యార్థులు ఇతరులతో పోటీపడి చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని డైట్ ప్రిన్సిపల్ ఎం.ఆర్.ఎస్ అజయ్ కుమార్ బాబు అన్నారు. రాయచోటి డైట్ నందు బుధవారం జిల్లా స్థాయిలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై పెయింటింగ్ నందు, లింగ సమానత్వం పై వ్యాసరచన పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుందని, వాటి నివారణకు సమిష్టిగా కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగ సమానత్వం అనేది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని ఇది అభివృద్ధి చెందుతున్న సమాజానికి పునాది వంటిదన్నారు. లింగ సమానత్వం ద్వారానే సామాజిక పురోగతి సాధ్యమవుతుందన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఉమ్మడి కడప జిల్లాలోని క్లస్టర్ కాంప్లెక్స్ స్థాయిలో విజేతలైన విద్యార్థులకు జిల్లాస్థాయిలో బుధవారం ఉదయం డైట్ లో పెయింటింగ్, వ్యాసరచన నందు పోటీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం పై నిర్వహించిన పెయింటింగ్ పోటీలలో రాజంపేట మండలం బోయినపల్లి ఎస్ జె ఎస్ ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని పి మల్లేశ్వరి ప్రథమ స్థానం, అదే పాఠశాలకు చెందిన కె సుప్రియ ద్వితీయ స్థానం, ఓబులవారిపల్లి మండలం, సంజీవపురం ఏపీ ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్, పాఠశాల విద్యార్థి పి సూర్య తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. లింగ సమానత్వం పై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టి సుండుపల్లి విద్యార్థిని ఎస్ మదిహా ప్రథమ స్థానం, గవర్నమెంట్ హై స్కూల్, రాజంపేట విద్యార్థిని జె రాధిక ద్వితీయ స్థానం, అదే పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్ తహసీ తృతీయ స్థానం సాధించారు. సంబేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మోనిక, రాయచోటి మోడల్ స్కూల్ విద్యార్థి ఉదయ్ కిరణ్ లు ప్రోత్సాహక బహుమతులను కైవసం చేసుకున్నారు. పెయింటింగ్, వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి ప్రిన్సిపల్ తన చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను, పతకాలను, నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైట్ సీనియర్ లెక్చరర్ మడితాటి నరసింహారెడ్డి, లెక్చరర్స్ శివ భాస్కర్, వైసి రెడ్డప్ప రెడ్డి, తిరుపతి శ్రీనివాసులు, మోహన్ నాయక్, కేదార్నాథ్, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమం అభివృద్దే కూటమి ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే

మదనపల్లె, జులై 9 ప్రభాతవార్త :

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమంటూ ఎమ్మెల్యే షాజహాన్ బాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని 1వ వార్డు అనపగుట్టలో సుపరిపాలన-తొలిఅడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. అనపగుట్టలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా వృద్దులకు, దివ్యాంగులు, వితంతువులకు అధిక మొత్తంలో పెన్షన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. అదే విధంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒకొక్కటి నెరవేర్చుతున్నామన్నారు. ఇప్పటికే తల్లికి వందనం, ఉచిత దీపం పథకం ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలకు సౌకర్యార్థంగా చౌకదుకాణాల వద్దే నిత్యవసర సరుకులు ఇస్తున్నామన్నారు. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా ప్రభుత్వం కల్పిస్తొందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిఅయిన సందర్భంగా అనేక పథకాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. 1వ వార్డులో నెలకొన్న సమస్యలను అధికారులతో సమీక్షించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకొంటానన్నారు. ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమీషనర్ ప్రమీల, వివిధశాఖల అధికారులతో పాటు కౌన్సిలర్ గాంధీ, టిడిపి నాయకులు మల్లికార్జుననాయుడు, డ్యాన్స్ రెడ్డప్ప, ఎర్రబల్లి వెంకటరమణారెడ్డి, నవీన్‌చౌదరి, కోళ్ళభాస్కర్, సుధాకర్‌నాయుడు, బాలు, ఆర్ఐ బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



ఇంటింటా కార్యక్రమంలో ఎమ్మెల్యే

# కార్మిక హక్కులను కాల రాయడం తగదు



బద్వేల్ అర్బన్, జూలై 9, ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవ్వార పట్టణంలోని నెల్లూరు రోడ్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బద్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ, దేశంలో బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చినప్పటినుండి నియంతృత్వాన్ని నిరంకుశ పాలనను కొనసాగిస్తున్నదని, కార్మికులు ఎన్నో ఏళ్ల కిందటే స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్లుగా కుదించి కార్పొరేట్ల కార్ఖానాలలో బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తున్నదని, అలాగే రైతాంగ, వ్యవసాయ రంగాలలో నల్ల చట్టాలను చేస్తూ ఆయా రంగాలను సంక్షోభంలోకి నెట్టివేస్తూ కార్పొరేట్లకు అనుకూలమైన చట్టాలను రూపొందిస్తున్నదని, లక్షల కోట్ల విలువ చేసే అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ఉద్దేశపూర్వకంగా వాటిని నష్టాల్లోకి నెట్టివేస్తూ, ఆ నష్టాలను సాకుగా చూపి కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని వారు ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గురయ్య, శ్రీనివాసరాజు, నరసయ్య, నరసింహులు, వెంకటరెడ్డి, దేవా ,ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి నాగేంద్ర, మహేష్, మదన్ ,నరసింహ కార్మికులు పుల్లమ్మ ,శ్రీనివాసులు, శ్రీను తదితర కార్మికులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి పెద్దపీట



బద్వేలు, జూలై 9, ప్రభాతవార్త

అభివృద్ధి,సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళ లాంటివని నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త రితేష్ రెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం బద్వేల్ మున్సిపాలిటీ 7, 8 వ వార్డులలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి ప్రభుత్వ పథకాలను వివరించి, వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం అధికారులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెప్పిందే కాకుండా చెప్పనివి కూడా అమలు చేస్తూ వచ్చామన్నారు. ఇదే క్రమంలో పేదల ఆర్థిక స్థితిగతులను మెరుగు పర్చేందుకు పి4 కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు రూప కల్పన చేశారన్నారు. సూపర్ సిక్స్ పథకాలుతో ప్రతి ఇంట్లో సంతోషాలతో ఉండగా వైకాపా నాయకులు కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నారన్నారు. ఏడాది పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి వైకాపా నాయకులకు కనిపించడంలేదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గం పరిశీలకులు నాగేంద్ర, మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, సింగసాని విజయ్ కుమార్, షరీఫ్, బిగ్ బాస్, జహంగీర్, రవికుమార్, నాగభూషణం, శివయ్య స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గురుకులాన్ని ప్రక్షాళన చేయాల్సి ఉంది

తంబళ్లపల్లె జూలై 9 ప్రభాతవార్త ః



తంబళ్లపల్లె మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల పనితీరు సక్రమంగా లేక విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడం పై స్పెషల్ ఆఫీసర్ అమర్నాథ్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. బుధవారం ఆయన తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి ఆసుపత్రిలో సిబ్బంది హాజరు, వార్డులు, ఎక్స్రే యూనిట్, ఆపరేషన్ థియేటర్, ఓపి యూనిట్ పరిశీలించారు. నిరుపేద రోగులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. తదుపరి గురుకులంలో విద్యార్థుల సౌకర్యాలపై ఆవేదన వ్యక్తం చేస్తూ టీచర్ల కొరత, సౌకర్యాల మెరుగుపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అనంతరం జరిగిన అధికారుల సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ అభివృద్ధి పథకాల ప్రజలకు పంపిణీ, పి ఫోర్ కార్యక్రమం, మొక్కల పెంపకం, 20 47 విజన్ స్వర్ణాంధ్ర సాధన పై అవగాహన కల్పించారు. ఆయన వెంట ఎంపీడీవో థామస్ రాజా, ఎంఈఓ త్యాగరాజు, ఏపీవో అంజనప్ప, డాక్టర్లు విక్రాంత్‌రెడ్డి, అమర సింహరాజు, హెడ్ నర్స్ గ్లోరీ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 9 ప్రభాతవార్త :

లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికులకు కనీస వేతనాలు చెల్లించి పనిగంటలు తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిఐటియు నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రాజేశ్వరి, మదురవాణిలు డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం పట్టణంలో సిపిఎం, సిఐటియుల ఆధ్వర్యంలో మున్సిపల్, అంగన్‌వాడి, ఆశావర్కర్లు, హామాలీ వర్కర్స్, పంచాయితీ కార్మికులు, ఎలక్ట్రిసిటి, బిఎస్ఎన్ఎల్, బ్యాంకింగ్ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగ, కార్మికులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటి వరకు 22సమ్మెలు చేపట్టినా నేటి దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు ప్రత్యేకత ఉందన్నారు. కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర దాగిఉన్న లేబర్ కోడ్‌లను ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చి యాజమాన్యానికి అనుకూలంగా ఉండే విధానాలను కేంద్ర ప్రభుత్వం సూచిస్తొందని ఇందుకు నిరసనగా సమ్మె చేపట్టడం జరిగిందన్నారు. కనీస వేతనాల చట్టాన్ని రద్దు చేసి సమ్మెహక్కు కాలరాస్తూ యజమానులకు అనుకూలమైన చట్టాన్ని కల్పించడమే కేంద్ర ప్రభుత్వం పనిచేస్తొందన్నారు. కార్మిక వర్గాల చట్టాలను యదావిధిగా కొనసాగించాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు మహేశ్వరి, మధురవాణి, సిఐటియు నాయకులు ప్రభాకర్‌రెడ్డి, రామక్రిష్ణ, ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు జయమ్మ, సరిత, పంచాయితీ వర్కర్స్ గోపాల్, ఎలక్ట్రిసిటి యూనియన్ నాయకులు నారాయణ, క్రిష్ణమూర్తి అధికసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సంరక్షణలో ఏఐ ఉపయోగకరం

డాక్టర్ శిల్పా నాయుని

మదనపల్లి క్రైమ్ జూలై 9 ప్రభాతవార్త.



ఆరోగ్య సమీక్షలు కృత్రిమ మేధస్సు (ఏఐ) ఎంతో ఉపయోగత్మకంగా ఉందని ప్రముఖ శాస్త్రవేత్తలు డాక్టర్ శిల్పా నాయుని, డాక్టర్ షారోన్ ప్రియ లు తెలిపారు. బుధవారం శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాలలో సైన్స్ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాస్త్రవేత్తలు శిల్ప నాయుని, షారాన్ ప్రియ అలెగ్జాండర్ లు వైద్య ఇమేజింగ్, దయాగ్నసిస్‌లో ఏఐ పాత్రపై వారి అనుభవాన్ని పంచుకున్నారు. రోగి కదలికల వల్ల కలిగే చలన కళాఖండాలను తగ్గించడం ద్వారా చిత్ర నాణ్యతను మెరుగుపరచడంలో ఏఐ ఎంతో ఉపయోగకరమైం దన్నారు. ఖచ్చితమైన రోగ నిర్ధారణలు, వ్యక్తిగతీకరించిన చికిత్స ప్రణాళికలను గుర్తించడంలో సహాయపడుతుందన్నారు. క్యాన్సర్ ట్రాన్స్ క్రోమోటిక్, బయో మార్కర్ ఐడెంటిఫికేషన్, జన్యు సంబంధ సమాచారం, లోకి వైద్య చరిత్రలతో సహా పెద్ద డేటా చెట్లను విశ్లేషించడం కు ఎ ఐ ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ రాటకొండ గురు ప్రసాద్, ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెద్దరంగాపురంలో మస్తాన్ స్వామి గ్రామోస్తవం

పులివెందుల,జూలై 9, ప్రభాత వార్త:



పులివెందుల మున్సిపల్ పరిధిలోని పెద్ద రంగాపురం నందు గ్రామస్థులు ఘనంగా మస్తాన్ స్వామి గ్రామోస్తవం నిర్వహించారు. మొహర్రం పర్వదినం పురస్కరించుకుని గ్రామంలో మంగళవారం రాత్రి ప్రత్యేక అలంకరణ చేసి మస్తాన్ స్వామిని డప్పు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా వచ్చి చావిడి నందు స్వామి వారు కొలువు తీర్చారు. బుధవారం ఉదయం నుంచి చావిడి వద్దకు గ్రామస్తులు పానకాల తీసుకొని వచ్చి ముజావరుచే చెక్కర చదివింపులు చేశారు. అనంతరం సాయంత్రం మస్తాన్ స్వామిని గ్రామస్థులు అగ్ని గుండం నందు ప్రవేశించి గ్రామోత్సవంగా తరలివెళ్లారు. స్వామి వారిని ఎత్తుకొనేందుకు గ్రామస్థులు పోటీపడ్డారు. డప్పు వాయిద్యాల మధ్య నృత్యాలు చేసుకుంటూ మస్తాన్ స్వామి గ్రామంలోని ఇంటింటి వద్దకు తరలి వెళ్లారు. ప్రతి ఒక్కరు స్వామి వారికి చెక్కర చవింపులు ఇచ్చి మ్రొక్కులు మొక్కుకున్నారు. ఊరేగింపు సందర్భంగా స్వామి వారిని పూల దండలతో ప్రత్యేకంగా అలకరించారు. పీర్ల పండుగ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ లు భద్రతా చర్యలు చేపట్టారు.చుట్టు పక్కల గ్రామాల నుంచి భారీగా భక్తులు తరలివచ్చి స్వామి వారికి మ్రొక్కులు మొక్కుకున్నారు. ఈ పండుగను గ్రామస్థులు కులమత వర్గ బేధాలు లేకుండా అందరూ కలసి కట్టుగా ఈ పండుగను సంతోషంగా జరుపుకుంటూరు.

# కూటమి పాలనలో అభివృద్ధి పొలాలు



ప్రొద్దుటూరు అర్బన్, జూలై 9 ప్రభాతవార్త:

మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి గురువారం స్థానిక 29వ వార్డులో వారు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు కూటమి పాలన విజయాలు తెలపడంతో పాటు ప్రజా సమస్యలు తెలుసుకున్నారు.. అనంతర వారు మాట్లాడుతూ త్వరలో అన్నదాత సుఖీభవ,ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వంటి పథకాలను ప్రారంబిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామి రెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇ.వి. సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ జబిబుల్లా, స్థానిక నాయకులు జింకా రామకృష్ణ, ఉమ్మడిశెట్టి రోషన్ కుమార్, పట్టుపోగుల మధు, అలుగూరు శ్రీను, జింకా గురుస్వామి, తులబంది సురేష్, రవీంద్ర బాబు, ఉమ్మడి శెట్టి సురేష్, ఉమ్మడిశెట్టి సుబ్బయ్య, శంకర్, కడప శంకర్, రమణ, నాగరాజు, మాజీ జడ్పీటీసీ సభ్యులు తోట మహేశ్వర రెడ్డి, జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బద్వేలు శ్రీనివాసుల రెడ్డి, మాజీ తెదేపా పట్టణ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లు, టౌన్ బ్యాంక్ ఛైర్మన్ బొగ్గుల సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

మదనపల్లెక్రైం, జులై 9 ప్రభాతవార్త:

ఐఎన్‌టిఎస్ఓ ఒలంపియాడ్‌లో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరచినట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మీ బుధవారం తెలిపారు. దేశవ్యాప్తంగా ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్‌లో పట్టణంలోని శ్రీచైతన్య టెక్నో మొదటిశాఖలో 405మంది విద్యార్థులు విజయాన్ని సాధించినట్లు తెలిపారు. బుధవారం పాఠశాలలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సంస్థ ఏజిఎం సురేష్, ఆర్ఐ శ్రీధర్‌లు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులు ఒలంపియాడ్‌లోనే కాకుడా చదువులో కూడా రాణించాలని ఆశీర్వదించారు. ప్రిన్సిపాల్ ఆర్.విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలన్న ఉద్దేశ్యంతో మా సంస్థలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా మా స్కూల్‌లో టీచింగ్ స్టాఫ్, విద్యార్థుల కృషి పలితమేనని స్కూల్ నుంచి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపుతున్న విద్యార్థులపై గర్వంగా ఉందన్నారు. ఒలంపియాడ్‌లో గ్రాండ్ బహుమతి ల్యాప్‌టాప్‌ను కైవసం చేసుకొన్నారు. వీటితో మొదటి బహుమతి ట్యాబ్, పలు మెమోంటోలు అందుకొన్నారు. ద్వితీయ, తృతీయ, నాల్గవ, ఐదవ బహుమతులను విద్యార్థులు కైవసం చేసుకొన్నారు. కన్సోలేషన్ బహుమతులు, బంగారు మెడల్స్‌లను కూడా విద్యార్థులు గెలుచుకొన్నారు. వీరందరికి ఆర్ఐ శ్రీధర్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మిల చేతులమీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీన్ నూర్, సి.బ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్, ఐఎన్‌టిఎస్ఓ ఇన్‌చార్జ్ ఝాన్సీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

# పొలం పిలుస్తుంది, కార్యక్రమం

సిద్ధవటం జూలై 9 ప్రభాతవార్త

పొలం పిలుస్తుంది కార్యక్రమం ఆకస్మిక తనిఖీ చేపట్టి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతులకు అందించే సంక్షేమ పథకాలపై రైతులకు తెలపాలని అగ్రికల్చర్ జిల్లా సంయుక్త వ్యవసాయ బి చంద్ర నాయక్ తెలిపారు సిద్ధవటం మండలంలోని శాఖరాజు పల్లి గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం అగ్రికల్చర్ జెడిఎ చంద్ర నాయక్ ఆకస్మిక తనిఖీ చేపట్టి రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలపై అవగాహన తెలపాలని సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సిబ్బంది అందుబాటులో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు రైతులకు తెలపాలని ప్రతి మండలానికి 80 శాతం సబ్సిడీపై ఒకటి చొప్పున కిసాన్, డ్రోన్ ఇవ్వడం జరుగుతుందని ఆసక్తి గల రైతులు మండల వ్యవసాయ శాఖ అధికారి, లేదా రైతు సేవ కేంద్రంలో సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని రైతులను ఉద్దేశించి తెలిపారు రైతులు అన్నదాత సుఖీభవ పథకం లబ్ధి పొందాలంటే ఫార్మర్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని ఖరీఫ్ లో సాగు చేసే ప్రతి పంటలు ఈ పంట నమోదు చేయాలని తెలిపారు రైతులకు అవసరమయ్యే ఎరువులు రైతు సేవ కేంద్రంలో అందుబాటులో ఉంచాలని సిబ్బందికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు, రమేష్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు మురళి, శివకుమార్ రైతులు పాల్గొన్నారు.




# అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ధర్నా

కురబలకోట, జులై 9 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసనగా సిఐటియు పిలుపు మేరకు బుధవారం కురబలకోట తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రాల సంఘం అధ్యక్షురాలు గౌరీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని, అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనాలు ఇవ్వాలని కోరారు. మిని అంగన్‌వాడీలను మెయిన్ సెంటర్లగా మార్చాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యువిటి, జిఓ మార్పు చేయాలన్నారు. అన్ని యాప్‌లను కలిపి ఒకేయాప్‌గా చేయాలన్నారు. అనంతరం అంగళ్ళు నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకుర్యాలీ నిర్వహించారు. మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుబ్రద, నాగరత్న, రమణమ్మ, సుశీల, రుక్మిణి, అంగన్‌వాడీ ఆశా కార్యకర్తలు, మద్యాహ్నాభోజన కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిరుపేదల కోసమే సూపర్ సిక్స్ పథకాలు

సంబేపల్లి జూలై 9 ప్రభాతవా ర్త

నిరుపేదల కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను ప్రవేశపెట్టారని టిడిపినాయకులు కోటిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోనే దుద్యాల గ్రామంలో పల్లం వాండ్ల పల్లెలో బుధవారం మండల టిడిపినాయకులు కోటిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ కార్యక్రమాన్ని రాష్ట్రం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరులు యువ నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు డోర్ టు డోర్ కార్యక్రమం ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం చేపట్టిన సంక్షేమ పథకాలను కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా వృద్ధులకు దివ్యాంగుల కోసం అత్యధికంగా పెన్షన్లు ఇస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు అంతేకాకుండా ఉచిత గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం వంటివి భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగకరమన్నారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో దుద్యాల గ్రామం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ నాయకులు బ్రహ్మానంద రెడ్డి రెడ్డి శేఖర్ రెడ్డి సహదేవరెడ్డి శివమొల్లు పూజారి కిట్ట బండి నాగేంద్ర కృష్ణయ్య కొప్పు వీరాంజనేయులు శేషయ్య నంద పలువురు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

